


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 214 | ఆదివారం 09- 08 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


ఇంటింటా జాతీయ జెండా.. దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యానికి సీఎం చంద్రబాబు పిలుపు





## ఢిల్లీలో ధర్నాలేమిటి..

2

## జంతర్ మంతర్‌ను ఎందుకు మూసేయరు?

## నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు



ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో బాబా బాగేశ్వర్ పేరును ప్రస్తావించిన ప్రధాని

డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారన్న మోదీ

3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం, ప్రతిభావంతులకు పురస్కారాలు

ప్రతిభావంతులైన విద్యార్థినుల సంఖ్య పెరగాలంటూ సరదాగా వ్యాఖ్య

ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక

# ఎల్ నినో ముప్పు: కార్యాచరణకు సీఎం చంద్రబాబు ఆదేశాలు..

ఎల్ నినో ప్రభావంతో 39 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం

'జలధార-జలహారతి' కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని సీఎం ఆదేశం

తాగునీటి సరఫరా, పంటల రక్షణకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన

పశుగ్రాసం కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశం

నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం

2



రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం అంచనాలకు మించి తీవ్రంగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని, ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. జల వనరుల పరిరక్షణ కోసం చేపట్టిన 'జలధార-జలహారతి' కార్యక్రమాన్ని ఇకపై ఒక నిరంతర కార్యక్రమంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా, పంటల పరిరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన దిశానిర్దేశం చేశారు. శనివారం తన క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి.. జలధార-జలహారతి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా



## ఆటో కార్మికుని కుటుంబానికి 'సిరిసిల్ల తారక రాముడు' అండ

ప్రమాద బీమా ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం..

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో, ఆటో కార్మికులకు అభయమివ్వడంలో బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. సిరిసిల్లలో స్వయంగా ఆటో డ్రైవర్ డ్రెస్ వేసుకుని మాట ఇచ్చిన విధంగా, సొంత ఖర్చులతో నియోజకవర్గంలోని ఆటో కార్మికులకు ఆయన చేయించిన ప్రమాద బీమా పథకం నేడు ఒక పేద కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచింది. నాలుగు నెలల క్రితం వేములవాడ గ్రామీణ మండలం

మిగతా2లో



## శ్రీశైలానికి పోటెత్తిన వరద

♦875 అడుగులకు చేరువలో జలాశయం నీటిమట్టం ♦ప్రస్తుత నీటి నిల్వ 162 టీఎంసీలు, పూర్తి సామర్థ్యానికి 10 అడుగుల దూరం ♦రెండు రాష్ట్రాల పవర్‌హౌస్‌లలో మొదలైన విద్యుదుత్పత్తి ♦నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న నీటి విడుదల

2

## సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, కోసం రూ.5 వేల

మిగతా2లో



## 'మహాలక్ష్మి' పథకం విస్తరణ

కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పెరిగిన అర్హుల సంఖ్య

కొత్త లబ్ధిదారుల జాబితా ఫైల్‌ను ఆర్థిక శాఖకు పంపిన పౌరసరఫరాలు

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.90 లక్షల కుటుంబాలకు అందుతున్న సబ్సిడీ

ఆర్థిక శాఖ ఆమోదం తర్వాత నేరుగా ఖాతాల్లోకి సబ్సిడీ జమ

2





## షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ ప్రహరీ కూల్చివేత

మెదక్ జిల్లా జప్తిశివునూర్‌లో షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ ప్రహరీని కూల్చేసిన రైతులు

శతాబ్దాల నాటి దారిని మూసేసి కాంపౌండ్ కట్టారంటూ ఆగ్రహం

తమకు దారి చూపే వరకు తగ్గేదే లేదని హెచ్చరిక

పంట పొలాలకు వెళ్లే దారిని మాయం చేశారంటూ ఆగ్రహించిన గ్రామ స్తులు...

2లో

## హైదరాబాద్‌లో బోనాల పండుగ

నేడు, రేపు నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు..

భాగ్యనగరంలో ఆది, సోమవారాల్లో (ఆగస్టు 9, 10 తేదీలలో) జరగనున్న బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేపడుతున్నట్లు హైదరాబాద్

2లో




## మూసీ సుందరీకరణకు తొలి అడుగు

•దసరాలోగా టెండర్ల ప్రక్రియకు సిద్ధమవుతున్న ఎంఆర్‌డీసీఎల్

•రూ.7,055 కోట్లతో 21 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు

•పనులు ప్రారంభమైన రెండేళ్లలో ఫేజ్-1 పూర్తి చేయాలని లక్ష్యం



## ఇరాన్‌తో యుద్ధం నుంచి అమెరికా తప్పుకోవాలి



-ఇరాన్‌తో ఐదు నెలలుగా సాగుతున్న యుద్ధం -అమెరికా ఆయుధ నిల్వలు పడిపోయాయంటూ కథనాలు

-యుద్ధం కొనసాగితే ప్రతికూల ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న డాన్ కేన్

2

# మీ పనితీరులో జవాబుదారీతనం ఎక్కడ?





## ఎంపీడీవో పై కలెక్టర్ ఆగ్రహం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 8 :** ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి అర్జీదారులు సమర్పించే దరఖాస్తులు మళ్లీ రిపీట్ అవుతూ ఉన్నాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? సమస్యల పరిష్కార విషయంలో మీరు శ్రద్ధ వహించడం లేదు. ఈ విషయంపై ఇలాగే వ్యవహరిస్తే నీపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంపీ డివో గాయత్రి పై జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రజలు తమ సమస్యలను పరిష్కార వేదికలో ప్రస్తావించినప్పుడు వాటి పట్ల సానుకూలంగా స్పందించాలి. ఈ విషయంలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు అంటూ కలెక్టర్ ఎంపీడీవో పై ఆగ్రహించినట్లుగా తెలుస్తోంది. బండి ఆత్మకూరు మండలంలో చిన్నపాటి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. సమస్యలు అధికారుల దృష్టికి వచ్చినప్పుడు ఆ ప్రాంతాన్ని సందర్శించడం, సమస్య పరిష్కారం అయ్యింది అంటూ ఫైల్ ను క్లోజ్ చేయడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంది. సమస్యలు పరిష్కరించినప్పుడు పరిష్కార వేదిక ఎందుకంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో చిన్నపాటి సమస్యలు కూడా ఆమె దృష్టికి వచ్చాయి. బండి ఆత్మకూర్ వీకర్ సెక్షన్ ఈ కాలనీలో రెండు సంవత్సరాల క్రితం డ్రైనేజీ కాలువను నిర్మించారు. విచిత్రం ఏమిటంటే రోడ్డుకు రెండు వైపులా డ్రైనేజీ నిర్మించాల్సి ఉండగా అధికారులు ఒకవైపు మాత్రమే డ్రైనేజీని నిర్మించారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తెచ్చిన ప్రయోజనం శూన్యం. బండి ఆత్మకూరు నుండి ఎర్రగుంట్ల మీదుగా వెళ్లే రోడ్డు మార్గం గుంతలమయంతో అస్తవ్యస్తంగా మారింది. సీజన్లో ఈ ప్రాంతం నుండి రైతులు ధాన్యం తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పిజిఆర్ఎస్ ( ఎన్ ఎన్ డి 202604 131778) రైతులు ఫిర్యాదు చేశారు. అయితే ఈ మార్గాన్ని పరిశీలించిన అధికారులు రోడ్డు బాగానే ఉందంటూ దరఖాస్తులను క్లోజ్ చేశారు. గ్రామంలో పందుల సంచారం అధికంగా ఉందని, వాహనదారులకు పందులు అడ్డుపడుతూ ఉండటం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఫిర్యాదు చేశారు. గ్రామంలో చెత్తాచెదారాన్ని ఎత్తివేయకుండా ఎక్కడికక్కడ అంటూ పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కాంపౌండ్ బయటకు ఉన్న కారణంగా ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని పి జి ఆర్ ఎస్ ( ఎన్ ఎన్ డి 20260041321391) 2026 ఏప్రిల్ 13న పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ఎలాంటి చర్యలు లేవు. గ్రామంలోని కుమ్మరిపేటలో 12 సంవత్సరాల నుండి రోడ్డుపై నీరు నిల్వ ఉంటుంది. ఈ విషయంపై( ఎన్ ఎన్ డి 202506022422) ద్వారా ఫిర్యాదు అందింది. అధికారులు ఈ విషయంపై రావడం పోవడం తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. లింగాపురం గ్రామంలో ముస్లింలు ఎవరైనా వ్యక్తులు చనిపోయినప్పుడు స్మశాన వాటికకు తీసుకొని వెళ్లాలంటే గ్రామంలోని గుంపెన వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుంది. ఈ కారణంగా ముస్లిం సోదరులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కారణానికి వెళ్లాలంటే గాలి చెన్నై పాలెం గ్రామం మద్దిలేటి వాగు వంతెనను దాటి వెళ్లాల్సి ఉంది. దీనిపై ఇప్పటికే పలు ఫిర్యాదులు వచ్చినప్పటికీ పరిష్కారం మాత్రం శూన్యం. చిన్నపాటి సమస్యలను పరిష్కరించినప్పుడు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు

బండి ఆత్మకూరు లోని కుందునది వంతెన పై ప్రహరీ లేకపోవడంతో ప్రజలు ఏళ్ల తరబడి నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలామంది వంతెన పై పడి ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి వంతెన ఇరు ప్రక్కల ఇనుప కడ్డీలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించినందుకు కలెక్టర్కు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా పరమటూరు భోజనం కాకనూరు వెలుగోడు మండలం మాధవరం నంద్యాల మండలం భీమవరం వంతెనలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పరిష్కార వేదికలో ఫిర్యాదులు అందాయి.






## కోర్టు ధిక్కార నేరానికి పాల్పడుతున్న కరణం రామనారాయణ రావు.



**శిరివెళ్ల (నంది పత్రిక)–** సిరివెళ మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో గల రెవెన్యూ పొలాలలో సమస్య కోర్టు పరిధిలో ఉండగా ఇంజక్షన్ ఆర్డర్ ఉత్తర్వులు ఉండగా కరణం రామ నారాయణరావు అను వ్యక్తి లేనిపోని రాద్ధాంతం చేస్తూ కోర్టు ఉత్తర్వులను లెక్క చేయడం లేదని భాధిత రైతులు సారెడ్డి బ్రదర్స్ అను రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంట పొలాలలో రాస్తా ఉందని సరిహద్దులు అక్కడ ఇక్కడ ఉన్నాయంటూ కోర్టు పరిధిలో ఉన్న పొలంలోకి అక్రమంగా జెసిబి కార్ల తో వచ్చి ప్రవేశించి కోర్టు ధిక్కార నేరానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో పొలం రాస్తా విషయంలో అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయగా గౌరవ ఆళ్లగడ్డ న్యాయస్థానంను వకీలు ద్వారా తమ దస్తావేజులు చూపించి ఆశ్రయించగా గౌరవ న్యాయస్థానం వారు ×ూా 308 /2026, ూా చీూ 266/2026 కేసులో ఇంజక్షన్ ఆర్డర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు రైతులు సారెడ్డి బ్రదర్స్ పేర్కొన్నారు. గౌరవనీయులైన పోలీసు శాఖ వారు రెవెన్యూ శాఖ వారు స్పందించి కరణం రామనారాయణ అను వ్యక్తి కోర్టు ఉత్తర్వులను దిక్కరించకుండా ఇతరులను వెంటపెట్టుకొని వచ్చి పొలాల్లో దౌర్జన్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సారెడ్డి బ్రదర్స్ కోరారు.



## మెగా డీఎస్సీ.. దగా డిఎస్సి. మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి..



**చాగలమర్రి ఆగస్టు 8 నంది పత్రిక** మెగా డీఎస్సీ అంటూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేసిందని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. శనివారం దీక్ష శిబిరానికి హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్, సూపర్ హిట్ ప్రచారం చేస్తూ హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను, రైతులను, మహిళలను మోసం చేసి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం కుంటి సాకులు చెబుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, చక్రం బీడీ అధినేత మహమ్మద్ షబ్బీర్, మాజీ ఎంపీపీ వీరభద్రుడు, కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి, శేష రమేష్, రామ్ గురు రెడ్డి వైసిపి యువ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల టవర్స్: దరఖాస్తుకు మరో రెండు రోజులే గడువు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉందని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, కమిషనర్ వీపీ గౌతమ్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అర్హులైన పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మించనున్న 7,680 ఎల్ఐజీ ఇళ్ల కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తోంది. దరఖాస్తుల సమర్పణకు ఆగస్టు 10 (సోమవారం) ఆఖరు తేదీ అని అధికారులు తెలిపారు. శనివారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35,125 దరఖాస్తులు వచ్చినట్లు వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద ఒక్కో ఫ్లాట్ నిర్మాణ వ్యయం రూ. 11 లక్షలు కాగా, ప్రభుత్వం రూ. 5 లక్షల సబ్సిడీ అందిస్తోంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఆగస్టు 30న కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. లాటరీలో ఎంపికైన వారికి ఏడాదిలోపు ఇళ్లను నిర్మించి అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. లాటరీలో ఇల్లు కేటాయించని దరఖాస్తుదారులు చెల్లించిన రూ. 10,000 డిపాజిట్ ఫీజును తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అధికారులు భరోసా ఇచ్చారు.

## తెలంగాణ ప్రజలకు భారీ గుడ్ న్యూస్.

తెలంగాణలోని ప్రజలకు రేవంత్ సర్కార్ శుభవార్త అందించింది. ఆగస్ట్ 15న ఒకేసారి మూడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. ఇప్పటికే ప్రభుత్వం కార్యక్రమాల ప్రారంభానికి అన్నీ సిద్ధం చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీటిని ప్రారంభించనున్నారు.తెలంగాణలోని ప్రజలకు గుడ్ న్యూస్. రేవంత్ సర్కార్ ఆగస్ట్ 15న ట్రిపుల్ బొనాంజా అందించనుంది. ఒకేసారి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే మూడు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల పంపిణీతో పాటు గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ చట్టాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఈ మూడు కీలక కార్యక్రమాలను ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించనుంది. వీటి వల్ల రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజలు లబ్ది పొందనున్నారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాంక్యూఆర్ కోడ్‌తో కొత్త స్మార్ట్ కార్డులు తెలంగాణలోని రేషన్‌కార్డుదారులందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించనుడండగా.. నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పంపిణీ చేయనున్నారు. ఈ స్మార్ట్ కార్డులపై క్యూఆర్ కోడ్‌తో పాటు లబ్దిదారుల అడ్రస్, పేర్లు ఉంటాయి. ఇక సీఎం రేవంత్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉంటాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లబ్దిదారుల వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు. ఇక కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక కొత్త పించన్లను ఇప్పటివరకు మంజూరు చేయలేదు. అయితే ఆగస్ట్ 15వ తేదీ నుంచి అర్హులైనవారికి కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. ఇప్పటికే అర్హులైనవారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. వారిలో అర్హులను గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చింది. పింఛన్ సొమ్మును నేరుగా లబ్దిదారుడి బ్యాంక్ ఖాతాలో వేయనున్నారు. గతంలో పోస్టాఫీస్ ద్వారా అందించేవారు. అయితే ఇప్పుడు నేరుగా బ్యాంక్ అకౌంట్లో జమ చేయనున్నారు.కొత్త పింఛన్ల పంపిణీ దాదాపు 2.50 లక్షల మందికి ఆగస్ట్ 15న పింఛన్లను పంపిణీ చేయనున్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులు చేనేత, గీత కార్మికులు ఇందులో ఉన్నారు. ఇక ఇదే రోజు గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం అమల్లోకి తీసుకురానున్నారు. ఆన్ లైన్ ఫుడ్, క్యాబ్, గ్రోసరీ డెలివరీ కార్మికులకు అండగా ఈ చట్టం తీసుకోస్తున్నారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు అమలు చేయనున్నారు. వారికి వేతన కొత, అన్యాయ అంక్షల నుంచి రక్షణ కల్పించనున్నారు. ఈ మేరకు గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నారు.

## శ్రీశైలానికి పోటెత్తిన వరద..

కృష్ణా నది ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతుండటంతో నీటిమట్టం వేగంగా పెరుగుతోంది. శుక్రవారం రాత్రి 9 గంటల సమయానికి జూరాల ప్రాజెక్టు నుంచి 2,57,059 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయగా, శ్రీశైలం జలాశయానికి 2,11,331 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం అది 874.70 అడుగులకు చేరుకుంది. జలాశయం పూర్తిస్థాయిలో నిండటానికి మరో 10 అడుగుల మేర నీరు చేరాల్సి ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 162.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. రానున్న రెండు, మూడు రోజుల్లో నీటి నిల్వ 200 టీఎంసీలను దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు సుమారు 2 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు. భారీగా వరద నీరు వస్తుండటంతో అధికారులు జలవిద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. తెలంగాణ పరిధిలోని ఎడమగట్టు విద్యుత్ కేంద్రంలో 21,189 క్యూసెక్కుల నీటిని వినియోగించి 7.319 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పరిధిలోని కుడిగట్టు కేంద్రంలో 9,603 క్యూసెక్కుల నీటితో 1.684 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. విద్యుదుత్పత్తి అనంతరం 30,792 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. వీటితో పాటు వెలిగోడుకు 4,000 క్యూసెక్కులు విడుదల చేయగా, శనివారం గోరకల్లు జలాశయానికి మరో 4,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## 'మహాలక్ష్మి' పథకం విస్తరణ..

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక 'మహాలక్ష్మి' పథకాన్ని మరింత మందికి చేరువ చేసేందుకు చర్యలు వేగవంతం చేసింది. ఈ పథకంలో భాగమైన రూ.500కే గ్యాస్ సిలిండర్ సదుపాయాన్ని కొత్తగా మరో 5 లక్షలకు పైగా పేద కుటుంబాలకు విస్తరించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన అర్హుల జాబితాను పౌరసరఫరాల శాఖ సిద్ధం చేసి, ఆమోదం కోసం ఆర్థిక శాఖకు పంపింది. ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించి, నిధులు విడుదలైన వెంటనే కొత్త లబ్ధిదారులకు సబ్సిడీ అందనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 42.90 లక్షల కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయి. 2024 ఫిబ్రవరిలో ప్రభుత్వం ఈ పథకంపై అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయగా, 'ప్రజా పాలన' కార్యక్రమం ద్వారా దాదాపు 91.49 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం తొలి దశలో 42.90 లక్షల మందిని అర్హులుగా గుర్తించారు. ఈ లబ్ధిదారుల గ్యాస్ సబ్సిడీ రీయింబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో రూ. 723.30 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో 1.20 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉన్నప్పటికీ, తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకే ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నారు. గతంలో వివాహం చేసుకొని కొత్తగా కాపురం పెట్టిన జంటలకు వేరుగా రేషన్ కార్డులు లేకపోవడం, ఒకే ఇంట్లో రెండు కుటుంబాలు ఉన్నా ఒకే కార్డు ఉండటం వంటి కారణాలతో చాలామంది అర్హులు పథకానికి దూరమయ్యారు. అయితే, ప్రభుత్వం 2025 జనవరి నుంచి 2026 జులై మధ్య కాలంలో పెద్ద ఎత్తున కొత్త రేషన్ కార్డులను జారీ చేసింది. ఈ కొత్త రేషన్ కార్డులు పొందిన వారు మహాలక్ష్మి పథకం కోసం మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన పౌరసరఫరాల శాఖ, 5 లక్షలకు పైగా కుటుంబాలను అర్హులుగా నిర్ధారించింది. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు రాగానే ఉమ్మడి జిల్లాల వారీగా కొత్త లబ్ధిదారుల జాబితాను విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. అనంతరం సబ్సిడీ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.

## ఎల్ నినో ముప్పు: కార్యాచరణకు సీఎం చంద్రబాబు ఆదేశాలు..

సమీక్ష నిర్వహించారు. **39 శాతం లోటు వర్షపాతం.. తీవ్ర నీటి సంక్షోభం** ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం సాధారణం కంటే 39 శాతం తక్కువగా నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జూన్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో సాధారణంగా 867 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 525 మి.మీ. మాత్రమే కురిసే అవకాశం ఉందని అంచనాలను నివేదించారు. ముఖ్యంగా ఆగస్టు నెలలో లోటు 56 శాతానికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వర్షాభావ పరిస్థితుల ప్రభావం ఇప్పటికే రిజర్వాయర్లపై స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని బేసిన్లలో కలిపి ప్రస్తుతం 563.05 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండగా, గతేడాది ఇదే సమయానికి 825.67 టీఎంసీల నీరు అందుబాటులో ఉండేదని పోల్చి చెప్పారు. ఆగస్టు నుంచి భూగర్భ జలమట్టాలు కూడా వేగంగా పడిపోయే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

# నెరవాటి స్టేడియంలో షటిల్ టోర్నమెంట్ ప్రారంభం







**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 08. (నంది పత్రిక ):,** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి స్టేడియం నందు శనివారం షటిల్ టోర్నమెంట్స్ ప్రారంభించినట్లు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ నెరవాటి లక్ష్మయ్య, శ్రీనివాసులు తెలిపారు. డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ వినోద్ కుమార్లు టాస్ వేసి సెటిల్ టోర్నమెంట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ నెరవాటి పెద్ద స్వామి వర్ధంతి పురస్కరించుకొని స్టేడియంలో ఆడుతున్న క్రీడాకారులకు శనివారం షటిల్ టోర్నమెంట్స్ ప్రారంభించామన్నారు. ఈ టోర్నమెంట్లోడబుల్స్ 30 ప్లస్, 40 ప్లస్ ,50 ప్లస్, త్రిబుల్ పోటీలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, సత్య,హరీష్ కుమార్,లక్ష్మీకాంత్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,వెంకటరామిరెడ్డి,

వెంకటేష్,డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్,మహేష్ యాదవ్, డాక్టర్ అలీ భాష ,దేవ్ , ఇమ్మిడి రామకృష్ణ , నాయక్, విక్రమ్, షఫీ, రాజు, అరవింద్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో కోటపాడు ‘శ్రీ వీరభద్ర భజన మండలి‘ ఆధ్యాత్మిక భజనలు



**సిరివెళ్ళ ప్రతినిధి ఆగస్టు 07 (నంది పత్రిక):**తిరుమల తిరుపతి దేవస్థానముల ఆదేశాల మేరకు తిరుమలలో భజన కార్యక్రమం. సిరివెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన ‘శ్రీ వీరభద్ర భజన మండలి‘ సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆధ్యాత్మిక భజన కార్యక్రమాలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. శనివారం నాడు వేకువజామున బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవతో భక్తులను మేల్కొల్పుతూ, సాయంత్రం వేళ భక్తిగీతాలతో, ధూపదీప నైవేద్యాలతో శ్రీవారిని ఆరాధిస్తూ ఆధ్యాత్మిక సౌరభాన్ని వెదజల్లారు. దేవాలయాల్లో పూజలు చేయడమే కాకుండా భజనల ద్వారా భక్తిభావాన్ని చాటడం గొప్ప ఆధ్యాత్మిక సాధన అని, దేహమే దేవాలయమని, మనసును నిర్మలంగా ఉంచుకుని త్రికరణ శుద్ధితో దైవాన్ని ఆరాధించాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. భక్తులను ఎంతగానో ఆకట్టుకున్న ఈ భజన కార్యక్రమాల్లో భజన గురువు కల్లూరి శేషకృష్ణారెడ్డి, సభ్యులు నాగమల్లేశ్వర్ రెడ్డి, బుజ్జి తిమ్మయ్య, లీలావతి, మల్లీశ్వరి, సుజాత, నరసమ్మ, లక్ష్మీదేవి, రామక్క తదితరులతో పాటు పలువురు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భజన కార్యక్రమం నిర్వహించడం ద్వారా మనసు సంతోషంగా ఉంటుందని అదేవిధంగా రక్తప్రసరణ బాగా జరుగుతుందని హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు.

## డీఎస్సీ అక్రమాలపై వైసీపీ దీక్షలు..

**చాగలమర్రి ఆగస్టు 8 నంది పత్రిక** డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల లో భారీ ఎత్తున అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ విచారణ చేపట్టాలని కోరుతూ వైసీపీ ఆధ్వర్యంలో వైయస్ విగ్రహం వద్ద నిరాహార దీక్షలు చేపట్టారు. వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర మైనార్టీ నాయకుడు బాబూలాల్ ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలో మండల వైసీపీ నాయకులు, నిరుద్యోగ యువత, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపారు.



## కడప నియోజకవర్గానికి చెందిన మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు ఈరోజు కర్నూల్లో నిర్వహించబడిన నారా లోకేష్ కార్యక్రమానికి హాజరు కావడానికి బయలుదేరిన కడప ఎమ్మెల్యే మాధవరెడ్డి...



**నంది ప్రతినిధి, ఆగస్టు 7, కడప జిల్లా..** కడప నియోజవర్గానికి చెందిన మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు ఈరోజు కర్నూలు నిర్వహించబడిన నారా లోకేష్ కార్యక్రమానికి హాజరు కావడానికి బయలుదేరారు ఈ సందర్భంగా కడప ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ రెడ్డప్ప మాధవి టిడిపి జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయబడింది. ఈ బస్సులు కడప నగరంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ నుండి బయలుదేరు బయలుదేరుతాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు

## రిటైర్డ్ ఉద్యోగికి నరకం చూపిస్తున్న క్లర్క్ అవినీతి!

### కలెక్టర్ స్పందించకపోతే ప్రాణత్యాగమే శరణ్యమని బాధితుడి హెచ్చరిక



**నంది పత్రిక కర్నూలు బ్యూరో :**కర్నూలు మెడికల్ కాలేజీలో ఏళ్లతరబడి నిష్కళంకమైన సేవలు అందించిన ఒక ఉద్యోగికి రిటైర్మెంట్ తర్వాత అధికారుల లంచగొండితనం, నిర్లక్ష్యం నరకం చూపిస్తున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితం రిటైర్ అయినా రావాల్సిన హక్కుల డబ్బుల కోసం వృద్ధాప్యంలో కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి రావడం ప్రభుత్వ యంత్రాంగపు దారుణ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

**రిటైర్మెంట్ బెనిఫిట్స్ తొక్కిపెట్టిన జు3 సెక్షన్ క్లర్క్:** కర్నూలు బి-క్యాంప్‌కు చెందిన దేశాయ్ రామకృష్ణ రెడ్డి మెడికల్ కాలేజీలోని బయోకెమిస్ట్రీ విభాగంలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేసి 30 నవంబర్ 2020న పదవీ విరమణ పొందారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే చెల్లించాల్సిన ₹3,41,066/- రిటైర్మెంట్ బకాయిలు మరియు ₹1,50,085/- ఇతర అలవెన్సులను కాలేజీలోని జు3 సెక్షన్ క్లర్క్ శ్రావణి కావాలనే తొక్కిపెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితుడి నుంచి ఆశించిన లంచాలు అందలేదనే కక్షతోనే ఫైలును ముందుకు కదలకుండా తొక్కిపెట్టి, మానసికంగా వేధిస్తున్నారని బాధితుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నా కరగని గుండెలు:** బాధితుడు రామకృష్ణ రెడ్డికి 22-09-2022న గుండె/మేజర్ సర్జరీ జరిగింది. ప్రాణాపాయ స్థితిలో ఉండి, మందుల ఖర్చులకు కూడా డబ్బుల్లేక అల్లాడుతున్నప్పటికీ అధికారుల్లో కనీస మానవత్వం నశించింది. 28-06-2024, 19-06-2024, 24-11-2025 తేదీల్లో కలెక్టరేట్ ప్రజావాణిలో అర్జీలు ఇచ్చినా, ఉన్నతాధికారులు క్లర్క్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**సస్పెండ్ చేయాల్సిందే.. బదిలీతో సరిపెడితే ఊరుకోం!** తనకు రావాల్సిన సొమ్ము తక్షణమే విడుదల చేయకపోతే, తనకు జరిగే ఏ అన్యాయానికైనా సంబంధిత జు3 సెక్షన్ క్లర్క్ శ్రావణి, కాలేజీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని రామకృష్ణ రెడ్డి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, సదరు క్లర్క్‌ను సస్పెండ్ చేసి, శాఖాపరమైన విచారణ జరిపి, బాధితుడి బకాయిలను వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేస్తున్నారు.

**బాధితుడి సమాచారం:**బాధితుడు: దేశాయ్ రామకృష్ణ రెడ్డి (రిటైర్డ్ ల్యాబ్ అసిస్టెంట్, బయో కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్) బాధ్యురాలు: శ్రావణి (జు3 సెక్షన్ క్లర్క్, కర్నూలు మెడికల్ కాలేజీ) రావాల్సిన మొత్తాలు: 3,41,066/- మరియ 1,50,085/- బాధితుడి సంప్రదింపు సంఖ్య: 7660800859

## 2025 డీఎస్సీ నియమకాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.తవ్వా వెంకటయ్య.



**కడప నంది పత్రిక ప్రతినిధి ఆగష్టు 08** కూటమి ప్రభుత్వం అట్ట హాసంగా నిర్వహించి, నియమించిన 2025 డిఎస్సి నియామకాలపై శ్వేత పత్రం విడుదల చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.తవ్వా వెంకటయ్య డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ నుండి అనేక అంశాలలో విఫలమైందని పేర్కొంటూ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించారుప్రజా రాజధాని అమరావతి పేరుతో భూ దందా జరుగుతుందని ఇప్పటికే ప్రతిపక్షాలు గగ్గోలుపెడుతున్నప్పటికీ అక్కడ జరుగుతున్న పెట్టుబడుల గురించి గానీ, ప్రభుత్వ ఖర్చుల గురించి గానీ , రైతులకు ఇస్తున్న రైతుల గురించి గానీ, స్థలాల గురించి గానీ ఇంతవరకు ప్రభుత్వం స్పష్టంగా స్పందించలేదన్నారు. అమరావతిలో అవినీతి జరుగుతుందని ప్రతిపక్షాలు మేధావులు ఎంత విమర్శించినా కనీసం ఎటువంటి అవినీతి జరగలేదని చెప్పడానికి శ్వేత పత్రమైనా విడుదల చేసి పాపాన పోలేదన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి హయాంలో తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని నానా హంగామా చేసిన కూటమి ప్రభుత్వం దాని నిరూపించిందా అని ఆయన ప్రశ్నించారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పైన బురదజల్లడం తామ అధికారంలో ఉంటే ప్రజలను మభ్య పెట్టడం చంద్రబాబు నాయుడు గారికి అలవాటే అన్నారు. 2025 డీఎస్సీలో జరిగిన అక్రమాలపై ఇప్పటికే మండల, నియోజకవర్గ, రాష్ట్రస్థాయిలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డీఎస్సీలో అక్రమాలకు బలహీన అభ్యర్థులతో, నిరుద్యోగులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపట్టినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. హైకోర్టు సిబిఐ ఎంక్వయిరీ నిరాకరించిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కానీ ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం డీఎస్సీలో అక్రమాలు చేసింది అనడానికి ఒకే ఒక్క నిదర్శనం ఇప్పటివరకు మెరిట్ లిస్టును విడుదల చేయకపోవడమే అన్నారు.

## డీఎస్సీపై వైసీపీ నిరసన సిగ్గు చేటు

### హై కోర్టు మొట్టి కాయలేసినా బుద్ధి రావడం లేదు
### పరిశ్రమలు రాకుండా చేసేందుకే పరామర్శ అరాచకాలు
### ఆప్కాఫ్ ఛైర్మెన్ యాటగిరి




డీఎస్సీ నిర్వహణ, పోస్టుల భర్తీపై అభ్యర్థులు వారి తల్లిదండ్రులు ఎటువంటి అభ్యంతరాలు, అభియోగాలు చేయనప్పటికీ వైసీపీ నిరసనలు చేయడం సిగ్గుచేటని...చివరకు హై కోర్టు తల బొప్పే కట్టేటట్లు మొట్టికాయలు వేసినా బుద్ధి రావడం లేదనిఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ యాటగిరి రాంప్రసాద్ మండిపడ్డారు.ఆయన శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.ఇచ్చిన హామీ మేర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వీయ పర్య వేక్షణలో డీఎస్సీ ప్రకటించి, పరీక్షలు నిర్వహించి 16000మంది పై చిలుకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసారన్నారు. దీంతో నిరుద్యోగులలో కొత్త ఉత్సాహం నెలకొన్నదని పేర్కొన్నారు.ఈ భర్తీ జరిగి సంవత్సరం దాటిపోయాక.. నీట్ పేపర్ లీక్ వ్యవహారం ఆసరాగా చేసుకొని జగన్ గ్యాంగ్ డిఎస్సి పై రాద్ధాంతం ప్రారంభించిందని చెప్పారు.అటు మంత్రి లోకేష్, ఇటు అధికారులు వాస్తవాలు ప్రజలకు వివరించారని పేర్కొన్నారు.అయినా వైసీపీ ఏంఎల్సీ కోర్టుకు పోతే న్యాయస్థానం మందలించి పిర్యాదును కొట్టి వేసిందని తెలిపారు.అయితే 11సీట్లకు పరిమితమైన వైసీపీ పార్టీ అధినేత జగన్ ఆదేశాలతో సిగ్గు,బుద్ధి లేకుండా నిరసన చేపట్టడం సిగ్గు చేటన్నారు.వాస్తవాలు గ్రహించిన ఉపాధ్యాలు జగన్ పార్టీ అంతం చూసేందుకు సిద్ధంగా వున్నారన్నారు.అక్రమాలు, అరాచకాలతో జైలుకు వెళ్లిన వైసీపీ నేతల పరామర్శ పేరుతొ జగన్ విధ్వంసం చేస్తూ శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఆరోపించారు.ఇలాంటి చర్యలతో పరిశ్రమలు రాకుండా యువతకు ఉద్యోగ, ఉపాధి అందనీయని కుట్రదాగున్నదని చెప్పారు.జగన్ ఎన్ని కుట్రలు చేసిన విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు వైసీపీని భూస్థాపితం చేయడం తధ్యమని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో సూరి, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

## కడప కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు గెలుపు ఖాయం

### కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్



కడప కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆ పార్టీ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 3వ విడత “ఇంటింటికీ కాంగ్రెస్” కార్యక్రమాన్ని డిసిసి అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి పార్టీ విధానాలు, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి, నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. రాబోయే కడప కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం 30 డివిజన్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల మధ్యే ఉంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రజలకు అందించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తున్నారని చెప్పారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ఇప్పటి నుంచే పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కలసికట్టుగా పార్టీ కోసం పని చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం పిసిసి అధ్యక్షులు షర్మిల నాయకత్వంలో తీసుకువస్తామని చెప్పారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు అంజన్ కుమార్, కరీం, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మహిళా జిల్లా అధ్యక్షురాలు సుభాన్ బి, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాసులు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కోటపాటి లక్ష్మయ్య , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షులు పుల్లూరు బాష, జిల్లా జనరల్ సెక్రెటరీలు సుధాకర్, శామీర్ హుస్సేన్,జాబీర్ అలీ, సిద్ధిక్, గఫార్, సుబ్రహ్మణ్యం, మహబూబ్ బాషా, సాదిక్, డివిజన్ ఇంచార్జ్ లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్పు కోసం సిపిఐ పాదయాత్రలు

**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 08 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణం లో నీ విసీ కాలనీలో.దేవనగర్ లో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో 2 వ రోజు పాదయాత్ర నిర్వహించారు.ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం అని అన్నారు.నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఇవ్వాలి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.నంద్యాల పట్టణంలో అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ అన్నారు.ఈ పాదయాత్రలో సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న,నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మి దేవి,మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరినాథ్, మహిళా సమాఖ్య నాయకులు సరోజమ్మ, సావిత్రి, కరిష్మా, ప్రచారంలో నాయకత్వం వహించారు.అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పట్టణాల్లో రెండు సెండ్ల ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇంటికి ఐదు లక్షలు ఇవ్వాలని విసీ కాలనీ. దేవ నగర్ లో.ఇంటి ఇంట ప్రచారం నిర్వహిస్తూ దేవ నగర్ మసీద్ సెంటర్లో ముగించడం జరిగింది.ఈనెల 17వ తారీఖున జరపతల పెట్టిన చలో కలెక్టరేట్ కార్యాలయం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విసీ కాలనీ.దేవ నగర్ ఇంటి స్థలాల అర్జీదారులు సిపిఐ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎలినినొ మీద అవగాహన సదస్సు.



**బేతంచెర్ల ఆగస్టు 8 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం సీతారామాపురం గ్రామంలో ఎలినీనో మీద అవగాహన సదస్సును శనివారం నిర్వహించడం జరిగింది. అలాగే గోసానిపల్లి, ధర్మవరం, కొచ్చెరువు గ్రామాలను కూడా సందర్శించడం జరిగినది.

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు యం.సుధాకర్,ఆదినారాయణ మరియు రవి గౌడ్ పాల్గొనడం జరిగింది.

# లోకేష్ యువగళం వెంట నడిచిన యువకులకు డీఎస్సీ ద్వారా పోస్టులు





**-నిజమైన డీఎస్సీ అభ్యర్థులను గాలికి వదిలేసిన టీడీపీ**
**-అడ్డగోలుగా పచ్చ కార్యకర్తలకు డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు ఇచ్చిన టీడీపీ**
**-లోకేష్ రాజీనామ చెయ్యాలి**
**-నిరుద్యోగులకు న్యాయం చేసేవరకు పోరాటం ఆపం**
**-వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త దారా సుధీర్**

**కొత్తపల్లి – నంది పత్రిక :** ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో పనిచేసిన యువకులక డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులను ఇచ్చి నిజమైన డీఎస్సీ అభ్యర్థులను గాలికి వదిలేశారని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయ కర్త దారా సుదీర్ ధ్వజమెత్తారు. శనివారం మండల కేంద్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు, రాష్ట్ర యవజన వర్కింగ్ ప్రసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహకారంతో లే నిరాహార దీక్షలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్సీపీ శ్రేణులతో కలసి 2025 డీఎస్సీలో జరిగిన అవకతవకలపై ర్యాలీని గాంధీ విగ్రహం వరకు నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడుతూ 2025 డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. విద్యాశాఖ మంత్రి నారా లోకేషు మోసం చేశారన్నారు. ఎన్నో ఆశలతో డీఎస్సీ అభ్యర్థులు ఉపాధ్యాయులు అవుతామని కలలు కంటుంటే వారి కలలను నిర్వీర్యం చేసి టీడీపీకి సహకరించిన యువకులకు దొంగ జీవోలద్వారా ఉపాధ్యాయ పోస్టులకు డబ్బులకు అమ్ముకొని నిజమైన అభ్యర్థులను నట్టేట ముంచారని ధ్వజమెత్తారు.మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఇస్తామని చెప్పిం 16345 పోస్టులు మాత్రమే ఇచ్చారన్నారు. ఇందులో 431 పీఈటి పోస్టులు ఉంటే లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో అతని వెంకట ఉన్న 350 మంది అనర్హులైన టీడీపీ కార్యకర్తలకు దొంగజీవో అమలు చేసి క్రీడా విభాగం క్రింద ఉద్యోగాలు ఇచ్చి నిజమైన క్రీడా ఉపాధ్యాయుల గొంతును టీడీపీ ప్రభుత్వం కోసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తమ ర్యాంకులు సాదించిన వారికి ఆర్ధర్ కాపీలు ఇవ్వకుండా టీడీపీ కార్యకర్తలకు లక్షలకు లక్షలు డబ్బులు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వమే నిజమైన డిఎస్సీ అభ్యర్థుల జీవితాలను తుంగలో తొక్కిందని మండి పడ్డారు. 2025 డీఎస్సీల జరిగిన స్కాం పై సీబీఐ ఎంక్వైరీ చేసి నిజనిర్ధాన చేసి నిజమైన ఉపాధ్యాయ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వాలని లేకపోతే నిరుద్యోగులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. 2025లో జరిగిన డిఎస్సీపై నేతిక భాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి అయిన నారా లోకేష్ రాజీనాను చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గౌరు జనార్థన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం రంగా, ఎంసీటీసీలు శివన్న బాలరాజు, నిజయోజకవర్గ బూత్ కన్వీనర్ నాగలక్ష్మి రెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరం నిజయోజకవర్గ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, పబ్లిసిటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు రహుతుల్లా వైఎస్సార్సీపీ జోనల్ సెక్రటరీ మునిరంగ, ఎంపీటీసీలు శివన్న, బాలరాజు, మాజీ సర్పందులు మారెన్న, బాల ఎల్లయ్య, బూతిటీ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు

## నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో
# మూడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**నిజాయితీ ఉంటే డీఎస్సీపై సీబీఐ విచారణ వేయండి!...**
**ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష**
**స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవకతవకలపై సూటి ప్రశ్నలు**
**పీపీ నాగిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డిల సంఘీభావం**

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 8 ( నంది పత్రిక )** "డీఎస్సీ 2025 ఉపాధ్యాయ నియామకాలను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వానికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ధైర్యం ఉంటే సీబీఐ విచారణకు ఆదేశించి తమ నిజాయితీని నిరూపించుకోవాలి" అని ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నంద్యాల గాంధీ చౌక్ సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా ఆధ్వర్యంలో ఈ దీక్షలు కొనసాగుతున్నాయి. మూడో రోజు దీక్షలకు నంద్యాల మండల వైఎస్సార్సీపీ నాయకులు, నిరుద్యోగ యువత, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ నిరసనకు వైఎస్సార్సీపీ సీఈసీ మెంబర్ పీపీ నాగిరెడ్డి, నంద్యాల నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి,..... హాజరై పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ.. "రాష్ట్రంలో దాదాపు 4 లక్షల మంది అభ్యర్థులు రాత్రింబవళ్లు కష్టపడి డీఎస్సీ పరీక్షలు రాశారన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం స్పోర్ట్స్ కోటా పేరుతో అర్హత లేని వారికి అడ్డగోలుగా నియామకాలు చేపట్టిందని ఆరోపించారు. అక్రమాలు వెలుగులోకి వచ్చాక హడావుడిగా 475 జీవోను రద్దు చేయడంలో ఉన్న ఆంతర్యమేమిటి?" అని సూటిగా ప్రశ్నించారు.



**న్యాయం జరిగే వరకు పోరాటం ఆగేది లేదు:** బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడారని విమర్శించారు. అభ్యర్థుల ఆరోపణలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు వైఎస్సార్సీపీ పోరాటం ఆపదని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసే వరకు ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయ శేఖర్ రెడ్డి పురుషోత్తం రెడ్డి, నంద్యాల మండలం వైసిపి అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, రాష్ట్ర వైసీపీ రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి,రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, జిల్లా వైసీపీ సెక్రటరీ శివనాగిరెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్ మిల్ అమీర్, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజు, జిల్లా వైసీపీ మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారు రవికుమార్, జిల్లా వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, జిల్లా వైసిపి ఎస్టీ సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, నంద్యాల అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రామచంద్రుడు మరియు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు కోఆప్షన్ సభ్యులు మండల వైసిపి నాయకులు కార్యకర్తలు నిరుద్యోగ యువత పాల్గొన్నారు

## ఒంగోలు మాదిగ ఉద్యోగుల జాతీయ మహాసభ దద్దరిల్లిపోవాలి.

**మాదిగ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా ఇంచార్జి రామతీర్థం శేషు మాదిగ పిలుపు.**

**బేతంచెర్ల ఆగస్టు 8( నందిపత్రిక ).** ఎస్సి వర్గీకరణ అనంతరం జరుగుతున్న మాదిగ ఉద్యోగుల 5 వ జాతీయ మహాసభను ఆగస్టు 9వ తేదీన ఒంగోలు నందు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశించడం జరిగింది. అన్న ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల ఇన్చార్జులు ప్రతి ఒక్కరూ అన్ని మండలాల నుండి భారీ ఎత్తున మాదిగ ఉద్యోగులను తరలించాలని బేతంచెర్ల ఎంఆర్పిఎస్ కార్యాలయం నుండి,ఎంఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ఇంచార్జ్ రామతీర్థం శేషు మాదిగ ప్రకటన ద్వారా శనివారం తెలియజేయడం జరిగింది. ఈ జాతీయ మహాసభ ద్వారా ఎంఈఎఫ్ సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా,సంస్థాగత పునర్నిర్మాణం చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభ ముఖ్య ఉద్దేశం ఏమనగా మాదిగ ఉద్యోగుల హక్కులు, సంక్షేమం మరియు ఐక్యతను చాటి చెప్పేందుకు ఈ సభ నిర్వహించ బడుతుందని .మన ఐక్యతే మన బలం,మన హక్కుల సాధనే మన లక్ష్యం అన్నారు. కావున సభకు వచ్చే ప్రతి ఒక్క ఉద్యోగి తప్పకుండా డ్రెస్ కోడ్ (తెల్ల చొక్కా,నల్ల ప్యాంటు), సమయ పాలన, ఒక పాస్ ఫోటోతో రావాలని పిలుపునివ్వడం జరిగింది.



## ఆత్మకూరు ఏ హెచ్ కె పాలిక్లినిక్‌లో అందుబాటులోకి ప్రముఖ నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ వి. సౌజన్య

**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరు పట్టణంలో మునుపెన్నడూ లేనివిధంగా అంతర్జాతీయ స్థాయి అనుభవం కలిగిన ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ వి. సౌజన్య ( ఎంబిబిఎస్ , డివో , ఎఫ్ పి పి ఆర్ ) అందుబాటులోకి వచ్చారు. స్థానిక ఆంధ్ర బ్యాంక్ (యూనియన్ బ్యాంక్) పక్కన ఉన్న ఏ హెచ్ కె పాలిక్లినిక్‌లో ప్రతి శనివారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు ఆమె రోగులకు ప్రత్యేక సేవలు అందించనున్నారు. డాక్టర్ సౌజన్య గారు చీఫ్ కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్, ఫాకో & రిఫ్రాక్టివ్ సర్జన్‌గా విశేష అనుభవం కలిగి ఉన్నారు. బెంగళూరు వెస్ట్ లయన్స్ ఫెలోషిప్ పూర్తి చేసిన ఆమె, శాంతిరామ్ మెడికల్ కాలేజీలో ఎక్స్-కన్సల్టెంట్‌గా, అలాగే ఆఫ్రికాలో సుదీర్ఘకాలం క్లినికల్ సేవలందించారు. ఏ హెచ్ కె పాలిక్లినిక్‌లో సూది, కుట్లు, కోత లేని అధునాతన కంటి శుక్లాల ఆపరేషన్లు, 18 ఏళ్ల పైబడిన వారికి అద్దాలు లేకుండా చేసే లేజర్ ఆపరేషన్లు, రెటీనా, షుగర్-బీపీ రెటినోపతి పరీక్షలు, గ్లాకోమా సీటీ కాసులు, లేజర్ చికిత్సలు, మెల్లకన్ను పరీక్షలు మరియు నల్లగుడ్డు సమస్యలకు అత్యాధునిక వైద్య సేవలు అందించబడును. మెరుగైన నేత్ర వైద్యం కోసం ఆత్మకూరు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ముందస్తు అపాయింట్‌మెంట్ మరియు ఇతర వివరాల కోసం 7995540044, 9032865116 నంబర్లలో సంప్రదించవచ్చు.



## నంద్యాలలో ఒక్కరోజే 18.74 లక్షల సాయం.. ఇప్పటివరకు 3.79 కోట్లకు పైగా!




**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 8 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో సీఎం సహాయ నిధి ద్వారా ఈరోజు ₹18,74,349 విలువైన ఆర్థిక సహాయాన్ని బాధితులకు రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు నంద్యాల పట్టణంలో సీఎం సహాయ నిధి ద్వారా బాధితులకు అందించిన మొత్తం ఆర్థిక సహాయం ₹3,79,47,292కు చేరుకుంది.

ఈ ఆర్థిక సహాయాన్ని నంద్యాల ఎమ్మెల్యే, మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.పేదలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వైద్య ఖర్చుల విషయంలో అండగా నిలవాలనే లక్ష్యంతో లిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి ఎంతోమంది బాధిత కుటుంబాలకు భరోసాగా నిలుస్తోంది. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తోంది.

## సర్వ నరసింహుడి దర్శనానికి భక్తజనం

**ప్రతి శనివారం నల్లమల కొండలకు పోటెత్తుతున్న భక్తులు--**



**సిరివెళ్ళ (నంది పత్రిక)** నంద్యాల జిల్లా నల్లమల కొండల్లో కొలువై ఉన్న శ్రీ సర్వ నరసింహ స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.ప్రతి శనివారం నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాలతో పాటు ప్రకాశం, మార్కాపురం, జిల్లా నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు నల్లమల కొండలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుంటున్న భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందుతున్నారు. నల్లమల అటవీ ప్రాంతం మధ్య ప్రకృతి రమణీయత నడుమ వెలసిన ఈ క్షేత్రానికి ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉందని భక్తులు పేర్కొంటున్నారు. శనివారం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పూజారి రంగనాయకులు,, చైర్మన్ నాగేంద్ర, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వల్ల ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం.



**బేతంచెర్ల ఆగస్టు 8( నంది పత్రిక ).** పురిటి బిడ్డకు తల్లిపాలు తాపించడం వలన, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం సాధ్య మవు తుందని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శంషాద్ బేగం అన్నారు. బేతంచర్ల అంగన్వాడి సెంటర్ -18లో సూపర్వైజర్ కె.రాధమ్మ ఆధ్వర్యంలో, తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ శంషాద్ బేగం మాట్లాడుతూ, పుట్టిన బిడ్డకు గంట లోపే తల్లి ముర్రుపాలు తాపించడం వలన తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. శిశువుకు ఆరు నెలల పాటు తల్లిపాలు తాపించడం వలన ఆరోగ్యంగా ఎదగడానికి అన్ని పోషకాలు లభించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి జరుగుతుందని సూచించారు. ఆరు నెలల తర్వాత శిశువుకు కొద్ది కొద్దిగా ఆహారం తినిపించడం అలవాటు చేయాలని, అప్పుడు బిడ్డ ఎదిగిన తర్వాత,అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. అంతేకాకుండా 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అంతే గాకుండా చిన్న వయసులోనే వివాహం చేస్తే ప్రసవ సమయంలో తల్లి బిడ్డ మరణించే ప్రమాదం అధికంగా ఉందని ఆమె తల్లులకు కిషోర్ బాలికలకు తెలియజేయడం జరిగింది. బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారికి, చట్ట పరమైన చర్యలు తీసుకొని శిక్షార్హులు అవుతారని అన్నారు. అంతే గాకుండా ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపడం వలన, ఆ శిశువులకు ప్రభుత్వ సరఫరా చేస్తున్న పౌష్టికరమైన ఆహారం ఇవ్వడంతో పాటు, మంచి ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు జి. షేబారాణి,బి లక్ష్మీదేవి,రామ తులసి,రాజేశ్వరి లబ్ధిదారులు రామేశ్వరి,సుస్మిత,శ్రావణి,లక్ష్మీ బాయ్, సుశీల,సుచరిత మరియు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియూ జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయండి




**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 08 . (నంది పత్రిక ):** ఐఎఫ్టియూ ఉమ్మడి కర్నూలు జిల్లా 3వ మహాసభను ఎమ్మిగనూరు లో శ్రీ మంజునాథ మేనీ ఫంక్షన్ హాల్, తేరు బజార్ తిక్కన్న ప్రాంగణం లో జరుగుతుందని ఐఎఫ్టియూ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నేడు నంద్యాల పట్టణంలో ఆల్ మదర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఐ ఎఫ్ టు యు జిల్లా మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.కావున జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని ఆ సభను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియూ జిల్లా నాయకులు పి. లాజరిస్ మాట్లాడుతూ దేశ సంపదను సృష్టించే కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమైనవని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ఈ కోడ్స్ యూటి ద్వారా హరించే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం వల్ల లక్షలాది మంది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడం, కనీస వేతన చట్టాలు అమలు కాకపోవడం, కార్మిక సంక్షేమ చట్టాలను యాజమాన్యాలు ఉల్లంఘిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు చూసీ చూడనట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు.దేశవ్యాప్తంగా "సమాన పనికి సమాన వేతనం" సూత్రాన్ని అమలు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, సామాజిక భద్రతా పథకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికోద్యమాన్ని బలోపేతం చేసేందు, సమస్యలపై పోరాడేందు అవసరమైన నాయకత్వాన్ని రూపొందించుటకు . ఈ సభలకు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ, జిల్లా నాయకులు ఆనంద్, చాంద్ బాషా,జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహీద్,కాంత్, పాల్గొన్నారు.

# అక్యుప్రెషర్ ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా ప్రారంభం





## యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (ఖజీఖీ) ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: హెల్త్ అడ్వైజర్లు షేక్ ఖాసీం, డాక్టర్ ఎం.ఎం.డి. ఖాసీం

**నంది పత్రిక కర్నూలు ప్రతినిధి** "ఆరోగ్యమే మహాభాగ్యం.. ప్రజా ఆరోగ్యమే లక్ష్యం" అనే ప్రాథమిక సూత్రంతో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (ఖజీఖీ) ఆధ్వర్యంలో శనివారం కర్నూలు నగరం, కృష్ణానగర్‌లోని అక్యుప్రెషర్ వైద్యశాలలో ఉచిత మెగా అక్యుప్రెషర్ వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఖజీఖీ వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్, వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణల అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరానికి ప్రసిద్ధ అక్యుప్రెషర్ హెల్త్ అడ్వైజర్లు షేక్ ఖాసీం (నెల్లూరు), డాక్టర్ ఎం.ఎం.డి. ఖాసీం (కర్నూలు) ముఖ్య అతిథులుగా హాజరై రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు.

**జీవనశైలి మార్పులతోనే పూర్తి ఆరోగ్యం:** ఈ సందర్భంగా హెల్త్ అడ్వైజర్లు మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, శారీరక శ్రమ లేకపోవడం, సరైన నిద్ర లేకపోవడం మరియు జంక్ ఫుడ్ (పిజ్జాలు, బర్గర్లు) అలవాట్ల వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పూర్వకాలంలో చెప్పులు లేకుండా నడవడం వల్ల అడుగులలోని ప్రెషర్ పాయింట్స్ ఉత్తేజితమై రక్తప్రసరణ బాగా జరిగేదని గుర్తుచేశారు. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, రాత్రివేళల్లో మేల్కొని ఉండటం వల్ల శరీరంలో వ్యర్థాలు పేరుకుపోయి హార్ట్ అటాక్, బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం వంటి తీవ్ర సమస్యలకు దారితీస్తున్నాయని హెచ్చరించారు.

**మందులు లేని సహజ చికిత్స:** శరీరంలోని ప్రెషర్ పాయింట్లను ప్రత్యేక యంత్రాల ద్వారా గుర్తించి, ఎలాంటి మందులు మరియు సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధులను ఎలా నయం చేసుకోవచ్చో ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా రోగులకు వివరించారు. రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, నడకకు కేటాయించాలని సూచించారు. డబ్ల్యూహెచ్‌వో (ఔఖూ) అనుమతులతో టియాన్స్ కంపెనీ రూపొందించిన 'బ్లడ్ సర్క్యులేటరీ మసాజ్ మిషన్' ద్వారా రక్తప్రసరణను పునరుద్ధరించి, రక్తం గడ్డకట్టకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.

**వైద్య సేవల కోసం సంప్రదించండి:**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృష్ణానగర్ (డాల్ఫిన్ బేకరీ ఎదురుగా) లోని అక్యుప్రెషర్ ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాచారం కోసం 94407 38608, 80741 47472 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**

ఈ వైద్య శిబిరంలో యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు గిలిగిత్త విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు వి. విజయ్ కుమార్, కల్లూరు కార్యదర్శి లోకేష్, నాయకులు వై.వి. రెడ్డి, దామోదరం సంజీవయ్య, ఎన్.కే. మధు, పరమేష్, మాలిక్ బాషా, సురేష్, జర్నలిస్టులు శివ శంకర్, సుధాకర్, చాంద్ బాషా, మోహన్, రామకృష్ణ, జాకీర్ హుసేన్ తో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ పట్టణ మహాసభను జయప్రదం చేయండి



**నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 08 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో ఈనెల 16వ తేదీన డివైఎఫ్ఐ పట్టణ మహాసభ నిర్వహించడం జరుగుతుందని దాన్ని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు మూర్తి పట్టణ మహాసభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని డివైఎఫ్ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో యువత చెడు మార్గాలకు వెళ్లకుండా వారి భవిష్యత్తుపై అడుగులు వేయాలని అదేవిధంగా ప్రభుత్వాలు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దేశంలో యువతను చైతన్యవంతం చేయడంలో డివైఎఫ్ఐ ముందుంటుందని అదేవిధంగా ఢిల్లీలో జరిగిన నీట్ వ్యతిరేకంగా పోరాటంలో ఎంతోమంది యువకులు ఆ పోరాటంలో భాగస్వాములు అయ్యారని దేశంలో ఉన్న యువత తలుచుకుంటే దేశం తర్వాతనే మార్చగలరు అని దానికి ప్రత్యేక నిదర్శనం అని అదేవిధంగా డివైఎఫ్ఐ 1980 నుండి ఇప్పటిదాకా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఉన్నారు. అలాగే డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి మాట్లాడుతూ శివ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఈనెల 16వ తేదీన డివైఎఫ్ఐ పట్టణ మహాసభ సమావేశం నిర్వహించడం జరుగుతుందని దీని యొక్క ముఖ్య ఉద్దేశం నిరుద్యోగ సమస్యల పైన నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి సమస్యల పైన పోరాటానికి సిద్ధం కావడానికి ఈ పట్టణ మహాసభ వేదికగా మారుతుందని అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా డివైఎఫ్ఐ తన వంతు ప్రజలు చైతన్యవంతం చేయడంలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు పోవడంలో ముందుకు సాగుతుందని అదేవిధంగా ముఖ్యంగా డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం అంటూ ముందుకు సాగుతుందని అదేవిధంగా ఈ డివైఎఫ్ఐ పట్టణ మహాసభకు నంద్యాల ఉన్నటువంటి ప్రముఖులు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నామని డివైఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వార్డు కమిటీ సభ్యులు చరణ్, దుర్గా తేజ, హరీష్, నాగేంద్ర, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మనల్ని మనం మార్చుకుందాం - దేశాన్ని అభివృద్ధి చేద్దాం.





## ఇంటింటికి కరపత్రాలు పంపిణీ

**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 8 ( నంది పత్రిక )** సూర్య సేన ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వరవ్యంలో సమాజ క్షేమానికి తోడ్పడే పంచరత్నాలలో భాగంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి, పర్యావరణ పరిరక్షణ అమలు చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము. పై పంచరత్నాలు అమలు చేస్తే ప్రజలకు ఎంత ప్రయోజనమో తెలియజేయడానికి, ప్రజల్లో చైతన్యం నింపడానికి ఈరోజు నుంచి 36వ వార్డులో కరపత్రాలను పంచుతున్నామన్నారు. ఈ సందర్భంగా సూర్య సేన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేరేంగుల చంద్రశేఖర్ మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలు తాము సంపాదించే సంపాదనలో అధిక భాగం విద్య వైద్యానికి ఖర్చు చేస్తున్నారు. దిగువ మధ్యతరగతి ప్రజలు తమ సంపాదన సరిపోక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరి విద్యా వైద్యానికి ఖర్చు చేస్తున్నారు. తెచ్చిన అప్పులు కట్టలేక, కుటుంబ భారాన్ని మోయలేక చాలామంది ప్రజలు దీనావస్థలో తమ జీవనం సాగిస్తున్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ప్రభుత్వం అరకొర సదుపాయాలతో విద్యా వైద్యం అందించడం కాకుండా కార్పొరేట్ స్థాయి తరహాలో ఉచితంగా ప్రజలకు అందించాలని కోరుతున్నాము. దేశానికి రైతు వెన్నెముకని గొప్పగా చెప్పుకోవడం కాదు ముందు వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారిని అప్పుల పాలు కాకుండా చూడాలని ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తున్నాము. మీరు రైతులకు న్యాయం చేయకపోతే ప్రజలతో విద్యార్థులతో కలిసి ఉద్యమించడానికి అయినా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము భారతదేశంలో యువత ఎక్కువగా ఉన్నారని గొప్పగా చెప్పుకోవడం కాదు వారి అభ్యున్నతికి కృషి చేయాలి. నిరుద్యోగుల్ని సోమరిపోతులుగా తయారు చేసే పథకాలు కాకుండా వారి విద్యార్హతకు తగిన ఉద్యోగాలు కల్పించేలా చూడాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము. విద్యార్థులలో నిరాశ నిస్పృహ దరి చేరకముందే ప్రభుత్వాలు మేలుకొని వారికి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము. మనం ఎంత సంపాదించినా ఎంతటి ఉన్నత స్థితిలో ఉన్న ప్రకృతిని కాపాడుకోలేక పోతే ఏదో ఒక రోజు మన జీవితం అస్తవ్యస్తమవుతుంది. ఉన్న చెట్లని నరికి వేస్తూ, ప్లాస్టిక్ వస్తువులను విపరీతంగా వాడుతూ ప్రకృతిని నాశనం చేస్తూ మన గొయ్యి మనమే తవ్వుకుంటున్నాం.

ప్లాస్టిక్ ని విపరీతంగా వాడటం వలన క్యాన్సర్ బాధితులు రోజురోజుకు పెరిగిపోతున్నారు. చెట్లను నరికి వేయడం వలన ఉష్ణోగ్రతలు పెరిగి వర్షాలు కురవక ప్రజలు విలవిలలాడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వాలు మొద్దు నిద్రను వీడి పర్యావరణం పై దృష్టి పెట్టాలని కోరుతున్నాము. ఏదో జరగాలని ఎదురుచూస్తూ కూర్చుంటే ఓటమి తథ్యం. ఏది చేయాలో నిర్ణయించుకొని ముందుకు సాగితే గెలుపు సాధ్యం. రా.. కదలిరా.. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప. జైహింద్ జై భారత్. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సంజీవ, మధు, ఈశ్వర్, అశోక్, రమేష్ రెడ్డి, పార్థసారథి, విజయ్ కుమార్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై సిపిఐ వినతికి జలదుర్గం ఎస్సై అనిల్ కూమార్ స్పందన

## గార్లదిన్నెలో అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకుంటామని హామీ



**ప్యాపిలి. ఆగస్ట్ 08 . (నంది పత్రిక ):** ప్యాపిలి మండలంలోని గార్లదిన్నె గ్రామంలో కొనసాగుతున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేసి, అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాలని కోరుతూ సిపిఐ మండల కార్యదర్శి జె మహేష్ ఆధ్వర్యంలో జలదుర్గం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో బెల్ట్ షాపుల కారణంగా శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని, మద్యం మత్తులో కొందరు వ్యక్తులు మహిళలు, వృద్ధులు, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సిపిఐ నాయకులు ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, గొడవలు పెరుగుతున్నాయని వివరించారు. సిపిఐ నాయకులు సమర్పించిన వినతిపత్రంపై సబ్ ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యను పరిశీలించి అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేసినట్లు సిపిఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, గార్లదిన్నె గ్రామంలో బెల్ట్ షాపుల సమస్యపై పోలీసులు సానుకూలంగా స్పందించడం అభినందనీయమన్నారు. అధికారులు ఇచ్చిన హామీ మేరకు త్వరితగతిన చర్యలు తీసుకుని గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని కోరారు. ప్రజల శాంతి, భద్రతకు విఘాతం కలిగించే బెల్ట్ షాపులు, అక్రమ మద్యం విక్రయాలపై సిపిఐ పార్టీ నిరంతరం ప్రజల తరపున పోరాడుతుందని మహేష్ తెలిపారు. అధికారులు ఇచ్చిన హామీ అమలును సిపిఐ పార్టీ పర్యవేక్షిస్తుందని, సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలను సమీకరించి చట్టబద్ధమైన ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రామచంద్రుడు, మనోహర్, మద్దిలేటి, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## ప్రజలకు మెరుగైన సేవలందించాలి-- మంత్రి ఫరూక్



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 08 ( నంది పత్రిక )** ప్రభుత్వ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధికారులను ఆదేశించారు. నంద్యాల ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టి, కొత్త రహదారి పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను సూచించారు. పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వర్షాకాలంలో కాలువల పూడికతీత పనులను పర్యవేక్షించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ ద్వారా వచ్చిన భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించాలని, నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.



# లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా ఎన్నికైన డాక్టర్ రవి కృష్ణ ను అభినందించిన వివిధ సంస్థలు



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 8 ( నంది పత్రిక )** కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు,గత 30 సంవత్సరాలుగా నంద్యాల లయన్స్ క్లబ్ ద్వారా విస్తృత సేవలు అందిస్తున్న డాక్టర్ గుర్రాల రవికృష్ణ అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ డిస్ట్రిక్ట్ 316 జె వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా గత వారం బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కళారాధన, లయన్స్ క్లబ్,నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థానిక కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సేవలు విస్తృతం చేస్తామని, కళారాధన సాంస్కృతిక కార్యక్రమాలు, దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని, చిన్న వీధి వ్యాపారస్తుల ఉపాధి రక్షణ కోసం సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, జోన్ చైర్మన్ సోమేశుల నాగరాజు,ఉపాధ్యక్షులు పోసిన సుబ్బారావు,కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రముఖ నాటక, సినీ, టీవీ నటులు ఎస్.ఆర్.ఎస్. ప్రసాద్, కార్యదర్శి డి. సి. పి. శర్మ, కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, రామయ్య, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య, కార్యదర్శి రామలింగం, హనీఫ్ ఖాన్, వెంకటరావు,నంద్యాల జిల్లా చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మహబూబ్ బాషా , కార్యదర్శి మహేష్, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వివేకా హత్య వెనుక కచ్చితంగా పెద్ద కుట్ర ఉంది

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ వైఎస్ సునీతా రెడ్డి, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. తన తండ్రి హత్యకు గురై ఏడేళ్లకు పైగా గడిచినా తమ కుటుంబానికి ఇంతవరకు పూర్తి న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు మిద్దె శిశిర గ్రేస్ ఎంపిక!



**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 8 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా క్రీడా రంగానికి మరో అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయి హాకీ క్రీడలో జిల్లాకు చెందిన యువ క్రీడాకారిణి మిద్దె శిశిర గ్రేస్ తన ప్రతిభను చాటుకుంది. మహారాష్ట్ర పూణే వేదికగా ఈ నెల 12వ తేదీ నుంచి 22వ తేదీ వరకు జరగనున్న ప్రతిష్టాత్మక 16వ జాతీయ అండర్-21 జూనియర్స్ ఉమెన్ పోటీలకు ఆమె ఎంపిక కాబడినదని హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు చాణిక్యరాజు, నంద్యాల జిల్లా కార్యదర్శి సునీల్ ముత్యం అధికారికంగా వెల్లడించారు. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున నంద్యాల జిల్లా నుండి మిద్దె శిశిర గ్రేస్ ప్రాతినిధ్యం వహించనుందని ఈ సందర్భంగా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు చాణిక్యరాజు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. మిద్దె శిశిర గ్రేస్ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి, అటు రాష్ట్రానికి, ఇటు నంద్యాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్ శ్రావణ్ కుమార్ మరియు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# వర్షాభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటలు--

## రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల అవగాహన--




**నంద్యాల సిటీ బ్యూరో ఆగస్టు 8 ( నంది పత్రిక )** ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటి అవసరం, తక్కువ పంటకాలం ఉన్న పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల ఆధ్వర్యంలో పులిమద్ది, రాయమాల్పురం, భీమవరం గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఎల్నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందన్నారు. అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా మినుము, కొర్ర, సజ్జ, జొన్న వంటి పంటలను అనుకూలమైన కాలానికి అనుగుణంగా సాగు చేయాలని సూచించారు. తక్కువ తేమ ఉన్నప్పుడు పంటలకు పోషకాలను పైపాటుగా పిచికారీ చేయడం ద్వారా ప్రతికూల ప్రభావాన్ని కొంతవరకు తగ్గించవచ్చన్నారు. నీటిపారుదల పంటల్లో నీటి పొదుపు కోసం సాలు మార్చి సాలు నీరు పెట్టడం, అవకాశం ఉన్నచోట డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ కే. ప్రభాకర్, డాక్టర్ కే. అశోక్‌కుమార్, డాక్టర్ బి. రవిప్రకాశ్‌రెడ్డి, డాక్టర్ పులిబాయి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త బి.యుగంధర్ అన్న న్యూటన్ బాబు కుమారుడు డాక్టర్ బేతం.

### హర్ష వివాహ వేడుకలో మీడియా ప్రతినిధులు



**నంది పత్రిక ఆత్మకూరు..** ఆత్మకూరు పట్టణంలోని, ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సామాజికవేత్త బేతం.యుగంధర్ అన్న న్యూటన్ బాబు, బేతం.సుహాసిని ల కుమారుడు డాక్టర్ బేతం హర్ష, డాక్టర్ దివ్య కాంతి వివాహ వేడుకలో జిల్లా సోషల్ మీడియా ప్రతినిధులు ఎస్.షర్ఫుద్దీన్ అలి, స్వాతికిరణం రిపోర్టార్ మాడుగుల.రాము గౌడు, దేశ పోరాటం రిపోర్టార్ కే.నాగన్న, భావన వినోద్ కుమార్, నంది పత్రిక రిపోర్టార్ నాగశేషులు, శంకర్, చంద్రశేఖర్, బి.వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ నాగరాజు, తదితరులు పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. మొదట ఈ బేతం వారి వివాహ వేడుకకు వచ్చిన వారందరికీ మానవతా నిలయం వృద్ధాశ్రమం ఫౌండర్ బేతం.చర్చిల్ యుగంధర్ ఆత్మీయ పలకరింపుతో, ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సోషల్ మీడియా ప్రతినిధులు ఎస్.షర్ఫుద్దీన్ అలి, ఎం.రాము గౌడ్, కే.నాగన్న, భావన వినోద్ కుమార్, , నాగశేషులు, శంకర్, లు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణానికి చెందిన డాక్టర్ బేతం.హర్ష, విజయనగరం పట్టణంలోని, తోటపాలెం కు చెందిన కే.నాగేశ్వరరావు, కె.జయరాణి ల పదవ పత్రిక డాక్టర్ దివ్య క్రాంతి ల వివాహము అంగరంగ వైభవంగా జరగడం అందరికీ ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బేతం.చాణక్య, విజయమాధవి, చంద్రగుప్త, రూత్ మణి, టెస్సీ, అద్విత్, సిసిలి, సిరిల్, డాక్టర్ డి.నాగన్న, ప్రజానాట్యమండలి కళాకారుడు డప్పు వెంకటేశ్వర్లు, డివిఎంసి నెంబర్ లింగాల నాగరాజు, తదితర ప్రజాసంఘాల నాయకులు, మిత్రులు, బంధువులు పాల్గొనడం జరిగింది.

## నేడే గుంతకందాల లో గంగమ్మ జాతర.



**వెలుగోడు ఆగస్టు 08 నంది పత్రిక:** వెలుగోడు మండలములోని గుంతకందాల గ్రామంలో ఈ నెల 9వ తేదీన అనగా ఆదివారం గంగమ్మ జాతర నిర్వహిస్తున్నట్టు గ్రామ పెద్దలు తెలిపారు. గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ తర్వాత 43 రోజులకు ఈ జాతర నిర్వహిస్తున్నట్లు గ్రామములో జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కావున వెలుగోడు మండలంలోని ప్రజలు ఈ జాతరలో పాల్గొని గంగమ్మ తల్లికి పూజలు చేసి తీర్థ ప్రసాదములు పొందవలసిందిగా కోరారు.

## యువకుడు ఆత్మహత్య



**కొత్తపల్లి – నంది పత్రిక :** ఓ యువకుడు భవిష్యత్తు గురించి ఎక్కువగా ఆలోచించి మానసిక వ్యాధితో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఏఎస్ఐ తెలిపిన వివరాలకు ఎదురుపాడు గ్రామం ,చాకలి దినేష్ కుమార్ (22) అనే యవకుడు డిప్లమా చదువును సగం మధ్యలో ఆపివేసి గ్రామంలో తండ్రి నాగశేషులుతో కలిసి ఉన్నాడు.తను చదువు పూర్తి చేయనందున ఉద్యోగాలు తనకు రావు అని , గతంలో హ్యాండ్ వాల్ క్రీడలో స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ కానందున భవిష్యత్తు గురించి ఎక్కువగా ఆలోచిస్తూ మానసిక వ్యాధితో బాధపడుతుండడంతో తండ్రి ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స చేయించగా సుమారు పది లక్షల వరకు ఖర్చు అయినదని, ఈ విషయంపై కూడా అతను అతిగా ఆలోచించి నేను బ్రతికి ఉండటం వల్ల తల్లిదండ్రులకు భారం అవుతున్నానే తప్ప అతడి వల్ల కుటుంబానికి ఎటువంటి ప్రయోజనం లేదని అతిగా ఆలోచిస్తూ, చనిపోవాలనే ఉద్దేశంతో తండ్రితో పాటు పొలానికి వెళ్ళి గడ్డి మందును తాగి క్రింద పడిపోగా, గమనించిన తండ్రి చాకలి నాగశేషులు వెంటనే ఆటోలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించిచారు అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి చేర్పించగా కోలుకొనలేక శనివారం తెల్లవారుజామున 4.54 గంటలకు మరణించినాడని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ రామ్ నాయక్ కేసు నమోదు చేశారు

## జిల్లాలో జలధార జల హారతి కార్యక్రమం ద్వారా 184.19 కోట్ల రూపాయలతో 1943 పనులు చేపట్టి 1939 పనులు పూర్తి చేశాం ,

### జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి



**ఏలూరు బ్యూరో చీఫ్, ఆగష్టు, 8 నంది పత్రిక:** ఏలూరు జిల్లాలో జలధార-జలహారతి కార్యక్రమం ద్వారా 184. 19 కోట్ల రూపాయలతో 1943 పనులు చేపట్టి 1939 పనులు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలిపారు. జలధార-జలహారతి కార్యక్రమంపై రాష్ట్ర సచివాలయం నుండి శనివారం సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ జలధార-జలహారతి కార్యక్రమం రాష్ట్రంలో 100 రోజులలో విజయవంతంగా పూర్తిచేసి, జలసంరక్షణ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం 100 రోజులకె పరిమితం కాకుండా నిరంతర ప్రక్రియ లాగా కొనసాగాలన్నారు. జలసంరక్షణ కు తీసుకోవలసిన మరిన్ని చర్యలను జలవనరుల శాఖ ద్వారా అధ్యయనం చేసి, ఇరిగేషన్ శాఖ నిధులతో పనులు చేపట్టాలన్నారు. త్రాగునీటి వనరులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కలిదిండిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలన అనంతరం కలిదిండి ఎంపిడిఓ కార్యాలయం నుండి జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఏలూరు జిల్లాలో చేపట్టిన పనుల ప్రగతిని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గతంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రస్తుతం విభిజి రామ్ జి కార్యక్రమంలో జలధార-జలహారతి కార్యక్రమంలో 1912 పనులు సిఎస్ఆర్ నిధుల ద్వారా 31 పనులు మొత్తం 1943 పనులకుగాను 1939 పనులు పూర్తిచేశామన్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాల ద్వారా 91. 67 కోట్ల రూపాయలతో 378 ఓ అండ్ పనులు చేపట్టామన్నారు. వీటిలో 634 మైనర్ ఇరిగేషన్ చెరువులు పునరుద్ధరణ పనులు, 403 ఫీడెర్ చానెల్స్ లో పూడిక తీత పనులు, 866 మైనర్ కెనాల్స్ మరమ్మత్తులు , సీఎస్ఆర్ నిధుల ద్వారా 33 పనులు చేపట్టామన్నారు. వీటి ద్వారా జిల్లాలోని కాల్వలు, చెరువులు, నీటి వనరులలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందన్నారు. డ్వామా పీడీ కె. వి. సుబ్బారావు, ఇరిగేషన్ శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు

## పాముకాటుకు విరుగుడు..

### పాణాలు కాపాడేది గుర్రాలే!

పాముకాటు... ఈ మాట వింటేనే ఒళ్లు జలదరిస్తుంది. సరైన సమయంలో చికిత్స అందకపోతే ప్రాణాలకే ముప్పు. ముఖ్యంగా భారతదేశంలో ఏటా వేల మంది పాముకాటు కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే, ప్రాణాంతకమైన పాము విషానికి విరుగుడు (యాంటీ-వెనమ్) ఎలా తయారవుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? ఆశ్చర్యకరంగా, మనిషి ప్రాణాలను కాపాడే ఈ సంజీవని తయారీలో కీలక పాత్ర పోషించేది గుర్రాలే. అవును, వందేళ్లకు పైగా ప్రపంచవ్యాప్తంగా ప్రాణాలను నిలబెడుతున్న ఈ వైద్య విధానం వెనుక ఉన్న హీరోలు గుర్రాలే.

**అసలు గుర్రాలనే ఎందుకు ఎంచుకుంటారు?** గుర్రాలు చాలా పెద్ద జంతువులు. వాటి శరీరం దృఢంగా ఉండటమే కాకుండా, వాటిలో రోగనిరోధక శక్తి కూడా చాలా బలంగా ఉంటుంది. పాము విషం వంటి శక్తివంతమైన టాక్సిన్‌లకు వ్యతిరేకంగా అధిక పరిమాణంలో యాంటీబాడీలను (విషాన్ని తటస్థీకరించే ప్రొటీన్లు) ఉత్పత్తి చేయగల సామర్థ్యం వాటికి ఉంది. వాటి శరీరంలో రక్తం పరిమాణం కూడా ఎక్కువగా ఉండటంతో, వాణిజ్య స్థాయిలో పెద్ద ఎత్తున యాంటీ-వెనమ్ ఉత్పత్తి చేయడానికి అనుకూలంగా ఉంటాయి. అందుకే, 1895లో ఫ్రెంచ్ శాస్త్రవేత్త ఆల్బర్ట్ కాల్మెట్ తొలిసారిగా నాగుపాము విషానికి విరుగుడును గుర్రాల సీరమ్ ఉపయోగించి అభివృద్ధి చేసినప్పటి నుంచి నేటి వరకు ఇదే పద్ధతి కొనసాగుతోంది.

యాంటీ-వీనమ్ తయారీ ప్రక్రియ ఎలా సాగుతుంది? యాంటీ-వెనమ్ తయారీ అనేది చాలా క్లిష్టమైన, శాస్త్రీయమైన ప్రక్రియ. ఇది పలు దశల్లో జరుగుతుంది.

## బండి ఎక్సలేటర్ స్ట్రక్ అయి వ్యక్తిపైకి దూసుకెళ్లిన ఘటన: ఇద్దరికీ స్వల్ప గాయాలు.



**వెలుగోడు, ఆగస్టు 08 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలో శనివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు.బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మోత్కూరు శ్రీనివాసులు అనే వ్యక్తి తన ఎక్సెల్ టూవీలర్ (నెంబర్ ఏపీ 39 ఎఫ్ 8607) పై వెలుగోడు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వైపు వస్తుండగా, ఒక్కసారిగా వాహనం ఎక్సలేటర్ స్ట్రక్ (జామ్) అయింది. ప్రమాదాన్ని గమనించిన శ్రీనివాసులు వాహనాన్ని కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.సుమారు 20 కిలోమీటర్ల వేగంతో అదుపుతప్పిన ఆ ద్విచక్రవాహనం, ఇండియన్ పెట్రోల్ పంప్ ఎదురుగా బండిపై రొట్టెలు విక్రయిస్తున్న శ్రీనివాసులు నాయక్ ను బలంగా ఢీకొట్టింది. ఈ హఠాత్తు పరిణామంతో అక్కడున్న స్థానికులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు వేగంగా స్పందించి, ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఘటనలో గాయపడిన ఇద్దరినీ వెంటనే పోలీస్ స్టేషన్‌కు తరలించి, అనంతరం ప్రాథమిక చికిత్స నిమిత్తం చర్యలు తీసుకున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వరి సాగుకు దూరంగా ఉండండి.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

### ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు..

### రైతులకు శాస్త్రవేత్తల సూచనలు



**వెలుగోడు, 08 (నంది పత్రిక):** వర్షాభావ పరిస్థితులు, ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఈ ఖరీఫ్‌లో వరి సాగుకు దూరంగా ఉండాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను నివారించాలని నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థకు చెందిన 'ఎల్నినో కంబాట్ టీమ్' శాస్త్రవేత్తలు సూచించారు. వెలుగోడు మండల వ్యవసాయ అధికారిణి ఎస్. స్వాతి ఆధ్వర్యంలో శనివారం బోయరేవుల, వేల్పనూరు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో రైతులకు ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో పంటల సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ఎంటమాలజీ) డాక్టర్ మంజునాథ్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ (సాయిల్ సైన్స్) జయచంద్ర రెడ్డి , సీనియర్ సైంటిస్ట్ (ప్లాంట్ బ్రీడింగ్) మోహన్ విష్ణువర్ధన్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా మోత్కూరు గ్రామంలో ' ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లోనూ ఎల్‌నినో ప్రభావం కొనసాగుతుందని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు.రైతులకు శాస్త్రవేత్తల కీలక సూచనలు వరి సాగు వద్దు: నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి నారుమడులు పోయకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి.పంట బెట్ట నివారణ: ఇప్పటికే సాగు చేసిన మొక్కజొన్న, సోయాబీన్ పంటలు బెట్టకు గురికాకుండా 0.5 శాతం కేఎన్‌ఓ (పొటాషియం నైట్రేట్) లేదా 19:19:19 ఎరువును పిచికారీ చేయాలి.ప్రత్యామ్నాయ పంటలు: తక్కువ కాలపరిమితి, తక్కువ నీటితో పండే సజ్జ (ఏబీవీ-04), మినుము, కొర్రలు, ఆముదం (ఐసిహెచ్-5,ఐసిహెచ్-55) వంటి పంటలను సాగు చేయాలి.అంతర పంటలు: కొర్ర + కందులు, కొర్ర + ఆముదం, జొన్న + కందులు వంటి అంతర పంటల విధానం అవలంబించాలి.యాజమాన్యం: నీటి వసతి పంట నీటి బెట్టకు గురైతే ప్రతి ఆరు సాళ్లకు ఒక సాలు నీరు అందించే విధానం లేదా ఒక సాలు విడిచి మరో సాలుకు నీరందించే 'స్కిప్ ఫెర్రో' పద్ధతిని పాటించాలి.ఆధునిక పద్ధతులు: ప్రకృతి వ్యవసాయంలో అందించే పిడిఎంఎస్ కిట్లు , 'పెల్లెటైజేషన్' పద్ధతి ద్వారా విత్తనాలు వేసే విధానాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.ఆగస్టు 15లోగా పంట బీమా నమోదు చేసుకోండి.సోయాబీన్ మినహా మిగిలిన అన్ని పంటలకు పంట బీమా చేసుకునేందుకు 15 చివరి తేదీ అని వ్యవసాయ అధికారులు ఆగస్టు. రైతులు గడువు ముగిసేలోగా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి పంట బీమా నమోదు చేసుకోవాలని. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తల సూచనలు పాటించి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు.

## సున్నిపెంట ఆక్రమణలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

### కేటగిరీల వారీగా ఆక్రమణల వివరాలను పక్కాగా పరిశీలించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 08(నంది పత్రిక):-** సున్నిపెంటలోని ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌తో కలిసి సున్నిపెంటలోని ఆక్రమణలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ ల్యాండ్ అండ్ సర్వే ఎడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, సున్నిపెంట పరిధిలోని ఆక్రమణలకు సంబంధించి అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, భూ సర్వే వివరాలను ఆధారంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆక్రమణలకు సంబంధించి ఎంతమంది ఉన్నారు, వారిలో అనుమతులు ఉన్నవారు ఎంతమంది, అనుమతులు లేకుండా ఉన్నవారు ఎంతమంది అనే వివరాలను కేటగిరీల వారీగా నమోదు చేసి నివేదిక రూపొందించాలన్నారు. అలాగే ఏపీ ఎల్, బీపీల్ కుటుంబాల సంఖ్య, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నవారు, పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు, గతంలో ఎవరికైనా పట్టాలు జారీ చేశారా లేదా అనే అంశాలను కూడా పరిశీలించి డేటాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గతంలో జరిగిన పరిశీలనలు, సంబంధిత కేసులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కోర్టు కేసుల పరిధి, అందుబాటులో ఉన్న రికార్డులు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గతంలో జరిగిన సమీక్ష సమావేశాల మేరకు చేపట్టిన డేటా సెగ్రిగేషన్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన ఆక్రమణలకు సంబంధించి వాటి స్వభావం, అర్హతలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిబంధనలు తదితర అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణకు (రెగ్యులరైజేషన్) అవకాశం ఉన్న అంశాలను స్పష్టంగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు. అలాగే హైకోర్టులో కొనసాగుతున్న కేసుకు సంబంధించి ప్రభుత్వం తరఫున సమర్పించాల్సిన కౌంటర్ అఫిడవిట్‌కు అవసరమైన వాస్తవ వివరాలను సంబంధిత రికార్డుల ఆధారంగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, సర్వే శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దాసరి కుల ఆత్మీయ సమావేశంలో గోవిందు సుబ్బయ్యకు ఘన సన్మానం



**నంది పత్రిక ప్రతినిధి ఖాజీపేట ఆగష్టు 08** దాసరి కుల ఆత్మీయ సమావేశం రాజంపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి దాసరి కులానికి చెందిన పలువురు నాయకులు, సంఘం ప్రతినిధులు, ప్రముఖులు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు సుబ్బయ్యను రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్‌మోహన్ రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోవిందు సుబ్బయ్య మాట్లాడుతూ దాసరి కులస్తుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కులస్తుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. దాసరి కులస్తులు విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఐకమత్యంతో ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు. కులస్తుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. అనంతరం గోవిందు సుబ్బయ్యను నాయకులు, కార్యకర్తలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## శ్రీశైల జలాశయం నుంచి వచ్చే నీరు కేవలం తాగునీటి అవసరాలకే

### మూడు రిజర్వాయర్లకు నీటి నింపుదల తాగునీటి కోసమే

### తాగునీటికి తొలి ప్రాధాన్యత...

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఆగస్టు 08(నంది పత్రిక):-** శ్రీశైలం జలాశయం నుంచి జిల్లాకు రానున్న నీటిని కేవలం తాగునీటి అవసరాల కోసమే వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి వచ్చే నీటితో జిల్లాలోని మూడు రిజర్వాయర్లను తాగునీటి అవసరాల మేరకే నింపనున్నట్లు తెలిపారు. ప్రస్తుత జలాశయాల్లోని నీటి నిల్వలు, అందుబాటులో ఉన్న నీటి పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని సాగునీటికి లేదా పంటలకు నీటిని అందించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రస్తుత నీటి లభ్యతను రైతులు, ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలని కలెక్టర్ కోరారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, పంటల మార్పిడి విధానాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్కువ నీటి లభ్యత పరిస్థితుల్లో రైతులను ప్రకృతి వ్యవసాయం, పీఎండ్స్ వైపు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రాంతానికి అనుకూలమైన పంటల ఎంపికపై రైతులకు శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సహకారం అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

**'రైతన్నా నీకోసం – ఎల్‌నినో కాంబ్యాట్' ద్వారా అవగాహన** : 'రైతన్నా నీకోసం – ఎల్‌నినో కాంబ్యాట్' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, నీటి పొదుపు, తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుపై ప్రతి రైతుకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా నిరంతరం సలహాలు, సూచనలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి వచ్చే నీటిని సాగునీటికి కాకుండా కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించనున్నందున ప్రజలు, రైతులు నీటిని పొదుపుగా వినియోగించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికతో నీటి నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## వరంగల్లో జరిగే ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మహాసభను జయప్రదం చేయండి.

**జూపాడు బంగ్లా,ఆగస్ట్ :8: (నంది పత్రిక )** మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి వరంగల్ లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని మండల ఇంచార్జి విజ్జి మాదిగ, మండల అధ్యక్షులు హనోక్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి నంద్యాల జిల్లా ఇంచార్జి పులికుంట్లగోపి మాదిగ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఇంచార్జ్ పులి కుంట్ల గోపి మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధించిన ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో మందకృష్ణ మాదిగ, నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం సామాజిక ఆర్థిక రాజకీయ అసమనతుల లేని వ్యవస్థ కోసం భవిష్యత్తు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతముగా సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు మరియు జెండా దిమ్మెలు నిర్మాణము ను పూర్తి చేయాలన్నారు. సెంప్టెంబర్ 9 వ తేదీ వరంగల్ జిల్లా లో జరిగే చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు జిల్లా కో ఇన్చార్జి చిలక రాబిన్సన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి శివరామన మాదిగ, ఎంఎస్పి జిల్లా కో ఇన్చార్జ్ భాష పోగుల దరగయ్య మాదిగ, ఆర్. రంగస్వామి మాదిగ, సురేష్, గ్రామ అధ్యక్షులు ,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# సగం కడుపుకే అన్నం పెట్టి సర్దుకోమంటే ఎలా?





**శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో సగం పనులకే పరిమితమైన రోడ్డు నిర్మాణం..**

**పీజీఆర్ఎస్ లో మాత్రం 'పూర్తి'!**

**సగం కాలనీలోనే లైట్ల వెలుగులు..**

**గాఢాంధకారంలో మిగతా నివాసుల నరకయాతన!**

**కమిషనర్ గారు దయాహృదయంతో స్పందించాలని కాలనీవాసుల కన్నీటి విజ్ఞప్తి!**

**నంది పత్రిక కర్నూలు (ప్రతినిధి):** "సగం కడుపుకు అన్నం పెట్టి.. ఇక మిగతాది సర్దుకుపోండి అని చెప్పినట్లు ఉంది మా పరిస్థితి!" ఇది శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ (35వ వార్డు, ) నివాసుల గుండెల నుంచి వస్తున్న తీవ్ర దయనీయమైన ఆవేదన. నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రమిస్తున్న మహానగర పాలక సంస్థ యంత్రాంగం.. తమ కాలనీ పట్ల మాత్రం తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తోందని స్థానికులు కన్నీటి పర్యంతమవుతున్నారు. అరకొరగా ఆగిపోయిన పనులను దయతో పూర్తి చేయాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నారు.

కమిషనర్ గారి దయ కోసం కాలనీవాసుల ఎదురుచూపు: శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో సగానికి ఆగిపోయిన రూ. 30 లక్షల రోడ్డు పనులు! సగం వెలుగులు.. మిగతాది కమ్మేసిన గాఢాంధకారం: సగం ప్రాంతంలోనే వీధి దీపాలు వెలుగుతుండటంతో, మిగతా వీధుల ప్రజలు చీకట్లో భయాందోళనతో ఇబ్బందులు పడుతున్నారు.

**మొదటి అడుగే బురదలో కుంగిపోతే ఎలా?:** "ఆరంభంలోనే ఈ నరకయాతన అనుభవిస్తుంటే మాకు పూర్తి ఆనందం, సౌకర్యం ఎప్పుడు దక్కుతుంది?" అని నివాసుల ఆవేదన.

౹ా+=ా పోర్టల్‌లో అబద్ధాల మాయాజాలం: క్షేత్రస్థాయిలో పనులు సగమే అయినా, రికార్డుల్లో మాత్రం సంపూర్ణంగా పూర్తయినట్లు నమోదు!

**నరకయాతనలో కాలనీవాసులు.. ఆరంభంలోనే ఆగిన ఆశలు!** కాలనీ అభివృద్ధి పనులను, రహదారి సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని అధికారులు మాట ఇచ్చి పనులు ప్రారంభించారు. కానీ క్షేత్రస్థాయికి వచ్చేసరికి ఆ మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. రోడ్డు పనులు సగం కాగానే నిలిచిపోవడంతో కాలనీకి వెళ్లే మొదటి అడుగే బురదమయంగా మారింది. తొలి అడుగే గుంతల్లో, నీళ్లలో కుంగిపోతుంటే.. తమ ప్రయాణానికి సుఖమయమైన ముగింపు ఎప్పుడు దక్కుతుందనే బాధాకరమైన ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది.

**సగం వెలుగులు.. సగం చీకట్లు!** రహదారుల పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడమే కాకుండా వీధి దీపాల ఏర్పాటులోనూ తీవ్ర పక్షపాతం, నిర్లక్ష్యం కనిపిస్తోంది. కాలనీలో కేవలం సగం ప్రాంతంలో మాత్రమే వీధి దీపాలు వెలుగుతుండగా, మిగతా సగం కాలనీ చీకటిలో కొట్టుమిట్టాడుతోంది. చీకటి పడితే చాలు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడిందని, రాత్రి వేళల్లో చిన్న పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు రాకపోకలు సాగించలేక భయాందోళన చెందుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

"పనులన్నీ పూర్తిస్థాయిలో చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కానీ ఇక్కడ జరుగుతున్న తీరు చూస్తుంటే ఆకలితో ఉన్నవాడికి సగం కడుపుకే అన్నం పెట్టి మిగతాది సర్దుకోమన్నట్లుంది. కొద్ది ప్రాంతానికే రోడ్డు వేసి, సగం భాగంలో మాత్రమే వీధి దీపాలు వేసి వదిలేశారు. చీకట్లో నడవలేక రోజు నరకం చూస్తున్నాం. ఇది మా దుస్థితిపై అధికారులకు కనికరం లేకపోవడమే!"

శ్రీ గోడల ఆంజనేయ స్వామి కాలనీ నివాసులు

**పోర్టల్‌లో మాయాజాలం!**

అన్నింటికంటే మిన్నగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (౹ా+=ా) పోర్టల్‌లో కాలనీ రోడ్డు పనులన్నీ సంపూర్ణంగా పూర్తయినట్లు అధికారులు చూపిస్తుండటం మరింత విచారకరం. క్షేత్రస్థాయిలో సగం పనులే ముగిసినప్పటికీ, కాగితాల్లో మాత్రం పనులన్నీ పూర్తయ్యాయని నమోదు చేయడం వల్ల పై అధికారులకు ఇక్కడి నరకయాతన తెలియకుండా పోతోంది. ఆగిపోయిన పనులను పూర్తి చేయకుండా రికార్డుల్లో పూర్తయినట్లు చూపిస్తే తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలని కాలనీవాసులు వాపోతున్నారు.

అభివృద్ధి పనుల వివరాలు (శిలాఫలకం ఆధారంగా):

**పని పేరు: డబ్ల్యూబీఎం (ఔడీవీ) రోడ్డు నిర్మాణం (35వ వార్డు,**

అంచనా విలువ: రూ. 30.00 లక్షలు (సాధారణ నిధులు)

శంకుస్థాపన తేదీ: 24-04-2026

పర్యవేక్షణ యంత్రాంగం: కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ & ఇంజనీరింగ్ అధికారులు

**కమిషనర్ గారు దయాహృదయంతో స్పందించాలని కన్నీటి విన్నపం!**

శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ నివాసులు పడుతున్న ఈ నరకయాతనను, వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకుని మహానగర పాలక సంస్థ కమిషనర్ గారు ప్రత్యేక దృష్టి సారించాలి.

క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,౹ా+=ా పోర్టల్‌లో ఉన్న తప్పుడు సమాచారాన్ని సరిదిద్ది, అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్డు పనులతో పాటు కాలనీ అంతటా వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి చీకట్ల నుంచి ఉపశమనం కలిగించాలని శ్రీ గోడల ఆంజనేయ స్వామి కాలనీవాసులు సవినయంగా వేడుకుంటున్నారు.

శ్రీ గోడల ఆంజనేయ స్వామి కాలనీ నివాసులు, కర్నూలు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలి





**రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్ళినా పండుగ వాతావరణంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు**

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...**

**ఏలూరు బ్యూరో చీఫ్ ఆగస్టు8 నంది పత్రిక:** కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కలిదిండి గ్రామంలో ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్లను శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండు హెలిప్యాడ్ , అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం ప్రక్కన ఖాళీస్థలంలో ప్రజావేదిక, అగ్రికల్చర్ మార్కెటు కమిటీ కార్యాలయం క్యాడరు మీటింగు సభాస్థలి, తదితర ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. రాష్ట్ర మంత్రితో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ముఖ్యమంత్రి భద్రతా అధికారులు, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన కలిదిండి మండలంలో "మీ భూమి-మీహక్కు'రాజముద్రతో రూపొందించిన పట్టదారు పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఏ గ్రామం పర్యటించినా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పట్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గత పాలకులు రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా విధ్వంసం సృష్టించారన్నారు. రాష్ట్రంలో అందరి సంక్షేమం, అన్ని ప్రాంతాలు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చి ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. రెవెన్యూ శాఖలో చేసిన విధ్వంసం కారణంగా దానిని పునరుద్ధరించడానికి ఇన్ని నెలలు పట్టిందని, ప్రజలు ఆస్తులకు భరోసా, ప్రజలు జీవితాలకు విశ్వాసం కల్పించాలన్న కారణంగా రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు మీఆస్తిపై వారి బొమ్మలు వేసుకున్నారని, ఆస్తిమీది, ఫోటో ఆయనది అన్నారు. సరిహద్దు రాళ్లపై కూడా ఆయన బొమ్మ చెక్కించుకున్నారని, 77 ఏళ్ల చరిత్రలో ఇలాంటి వ్యక్తిని ఎప్పుడూ చూడలేదని అన్నారు. 2019-24 మధ్య జరిగిన వ్యవహారాలు కారణంగా పెద్ద ఎత్తున భూవివాదాలు వచ్చాయని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలు నుంచి వచ్చిన అర్జీల్లో ఎక్కువ శాతం భూ సమస్యలేనని అన్నారు. అందుకే శాశ్వతంగా భూసమస్యల్ని పరిష్కారం చేసి భూమిని హక్కుగా మీకు కల్పించాలనే ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. గతపాలకులు ల్యాండు టైటిలింగు యాక్టు ద్వారా బెదిరించి మీ ఆస్తుల్ని కాజేయాలని చూశారని, మేము అధికారంలోకి వస్తూనే ఆ చట్టాన్ని రద్దుచేసి మీకు న్యాయం చేశామని అన్నారు. సచివాలయం లోనే భూమి రికార్డులకు సంబంధించిన వివరాలను సరిచేసుకునే అవకాశాన్ని కూడా స్వర్ణవార్డు, స్వర్ణ గ్రామ కార్యాలయాల్లో చేసుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ అధినేత జగన్మోహన్ రెడ్డి అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని, ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో అతి తక్కువ సమయంలో గాడిలో పెడుతున్నారని అన్నారు. అమరావతి, పోలవరం, రాష్ట్రంలో వివిధ నీటి ప్రాజెక్టులు, పెట్టుబడులు, పరిశ్రమలు స్థాపనలు నిరంతరం ముఖ్యమంత్రి ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలు వారి బొమ్మలు వేసుకుని రూ 400 కోట్లు వృధా చేశారని తెలిపారు. కైకలూరు నియోజకవర్గంలో 22(ఏ) క్రింద 3,850 ఎకరాలకు మోక్షం కలిగిందని, ఎంతో మంది ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇందులో స్వాతంత్ర సమర యోధులు, ప్రజలు, రైతులు తమకు జరిగిన లబ్దిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియజెప్పడానికి, కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, జిల్లా, డివిజన్, మండల వివిధ శాఖలు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంతోకాలం యుద్ధంతో తీవ్ర నష్టం

గత ఐదు నెలలుగా ఇరాన్‌తో సాగిస్తోన్న యుద్ధం కారణంగా అమెరికా ఆయుధ నిల్వలు తరిగిపోతున్నాయని పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘర్షణలకు త్వరగా ముగింపు పలకాలని స్వదేశంలో డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే అగ్రరాజ్య జాయింట్ చీఫ్స్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్ ట్రంప్కార్యవర్గానికి కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధం నుంచి ఇకనైనా బయటపడాలని.. లేదంటే ప్రతికూల ఫలితాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఇరాన్‌తో యుద్ధం స్వల్పకాలికంగా ఉండాల్సింది. ఇప్పటికే అది ఆ దశను దాటేసింది. పశ్చిమాసియలో ఘర్షణలు తీవ్రతరం చేయడానికి మనకు అందుబాటులో ఉన్న సైనిక చర్యలు ప్రతికూల

ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. కేవలం వైమానిక శక్తితోనే నిర్దేశిత లక్ష్యాలను మనం సాధించలేం. అందుకే ఇకనైనా, ఈ యుద్ధం నుంచి బయటకు వచ్చే మార్గాలను అన్వేషించాలని ట్రంప్ సలహాదారులకు డాన్ కేన్ ప్రైవేటుగా చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే విషయం గురించి ఆయన పలువురు క్యాబినెట్

అధికారులు, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తోనూ చర్చలు జరిపారట. ఇరాన్‌లో భూతల దాడులకు విముఖత చూపుతోన్న అధ్యక్షుడు ట్రంప్.. దానికి బదులుగా వైమానిక దాడులను మరింతగా పెంచుతామని ఇటీవల కాలంలో పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. ఈ హెచ్చరికలతో ఇరాన్‌ను ఒప్పందానికి తీసుకురావొచ్చని ఆయన విశ్వసిస్తున్నారు. అయితే, సుదీర్ఘకాలంగా వైమానిక దాడులు చేపడుతుండటంతో అగ్రరాజ్య ఆయుధ నిల్వలు భారీగా తగ్గిపోతు న్నాయి. ఇప్పటికే 80 శాతం మిసైల్ డిఫెన్స్ సిస్టమ్ ఇంటర్‌సెప్టర్లు, దాదాపు సగం పేట్రియాట్ క్షిపణులు కరిగిపోయినట్లు ఇటీవల కథనాలు వచ్చాయి. అయితే, వీటిని ట్రంప్ కొట్టిపారేశారు. తమ వద్ద పెద్ద ఎత్తున ఆయుధ నిల్వలు ఉన్నట్లు పేర్కొన్నారు. అంతేగాక, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా.. భారీ సంఖ్యలో ఎ÷-లాంట్లు, ఫ్యాక్టరీలను రక్షణ రంగ కంపెనీలు నిర్మిస్తున్నాయని తన ట్రూత్ ఖాతాలో పోస్ట్ చేశారు. అయితే, క్షిపణుల సంఖ్య గురించి మాత్రం ఆయన కచ్చితమైన లెక్క చెప్పకపోవడం గమనార్హం.

# పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**రాజవొమ్మంగి మండలంలో ఘనంగా ఇంటింటికీ తెలుగుదేశం**

**ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిపై విస్తృత ప్రచారం చేసిన రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**

**రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**





**విజయవాడ బ్యూరో చీఫ్ ఆగస్టు 8 నంది పత్రిక** ప్రజా స్వామ్య బద్ధంగా పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయంగా సాగుతుందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం లబ్బర్తి మరియు సీతారామ పురం గ్రామాల్లో శనివారం ఏ పి ఐ ఐ సి డైరెక్టర్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో లిరెండేళ్ళ నమ్మకం, సంక్షేమం అభివృద్ధిపై "ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఎన్ డి ఏ కూటమి పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె ఆయా గ్రామాల్లో ఇంటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలో ఆర్థిక సంక్షోభాలు ఉన్నా రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై క్షుణ్ణంగా వివరించారు. గత పాలకులు దిక్కుముక్కు లేని రాష్ట్రంగా అధిగతి పాల్జేసిన రాష్ట్రాన్ని దేశం గర్వించేలా అమరావతిని ఎకనామిక్ రీజియన్ గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంతమన్నారు. గతంలో రైతుల పాసు పుస్తకాల పై జగన్ రెడ్డి ఫోటో ఉండటం , ప్రభుత్వ భూముల విషయంలో కూడా అనాలోచిత ఏకపక్ష నిర్ణయాలు తో రైతులను తీవ్ర క్షోభకు గురిచేస్తే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు . అలాగే మేనిఫెస్టోలో ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు . మాట ఇచ్చిన ప్రకారం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు పేర్కొన్నారు. 269 అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేసి రూ;5/- లకే భోజనం అందిస్తున్న చరిత్ర మన కూటమి ప్రభుత్వానిదన్నారు. గతంప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను రద్దు చేసి లక్షలాది మంది కడుపు కొట్టినట్లు పేర్కొన్నారు. అలాంటి విధానాన్ని స్వస్తి చెప్పి లక్షలాది మందికి ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం మనదే అన్నారు. గృహిణులకు సంవత్సరానికి దీపం పథకం ద్వారా 3 గ్యాస్ సిలిండర్ లు రాయితీల పై అందిస్తున్నట్లు చైతన్యం చేశారు. గత ప్రభుత్వం అమ్మవడి పథకం పేరుతో ఒక ఇంట్లో చదువుకునే అందరికీ అమలు చేస్తామన్న జగన్ కేవలం ఒక విద్యార్థికి మాత్రమే అమలు చేయడం సిగ్గుచేటన్నారు. కానీ కూటమి ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కుటుంబంలో అందరి పిల్లలకు తల్లికి వందనం పూర్తి పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చేనేతలకు, నాయి బ్రాహ్మణులకు ఉచితం విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతన్న కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా, వగైరా అవసరమైన ఎరువులు సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా అంద జేస్తున్నామన్నారు. అలాగే రైతులకు వారి వ్యవసాయ పనులు పెట్టుబడులకు అందజేసే అన్నదాత సుఖీభవ - పి యశీ కిసాన్ పథకం ద్వారా ఎలాంటి తారతమ్యం లేకుండా నిధులు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ మొత్తంలో విడతల వారీగా నిధులు వారి బ్యాంకు ఖాతాలకు జమచేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇవే కాకుండా అభివృద్ధిని కూడా పారదర్శకంగా అత్యంత వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పాలన అందిస్తున్న విధానాలపై ఇంటింటికీ వెళ్లి చైతన్యం చేశారు. అలాగే సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి ఆయా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ సేవలో భాగంగా రూ;15 వే లు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఏ ఒక్క లబ్ధిదారు కూడా పథకాలకు దూరం కాకుండా ఆయా శాఖల అధికారులు అర్హులైన వారి జాబితా సిద్ధంచేసి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఇప్పటికే 5 లక్షల గృహాలు పేదలకుఅందించామన్నారు ఏటారూ;20 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రాయితీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 31 లక్షల ప్రయాణాలు కల్పించినట్లు పేర్కొన్నారు. అలాగే ఆయా పథకాల్లో ఎక్కడ ఎలాంటి జాప్యం లేకుండా పారదర్శకంగా ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అమలు చేసే బాధ్యతను తీసుకున్నట్లు స్పష్టం చేశారు. పలు సమస్యలపై ఆమెకు వినతులు రాగా స్పందించిన ఆమె ఆయా శాఖల అధికార యంత్రాంగానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎపి ఐఐసి డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు , రాజవొమ్మంగి సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, తెదేపా నాయకులు గణజాల తాతారావు,ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సూరిశెట్టి సురేష్, తేజ, గొర్లె సీతాంబరం,వెంకటరమణ, గిడుతూరు శ్రీను, లోకరపు సత్తిబాబు, జీరెడ్డి రాంబాబు, గణేషుల పెద్దిరాజు, పెట్ల అప్పలరాజు, మానవ అప్పారావు, లోకరపు శివ పార్వతి, బత్తిన రాజేశ్వరి, వాడపల్లి అమ్మాజీ పలువురు కూటమి నేతలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎన్‌జికి ప్రత్యామ్నాయంగా బయోగ్యాస్

దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమాన్ని ప్రోత్సహించిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో సీఎన్‌జీలో కూడా బయోగ్యాస్‌ను మిళితం చేసి వినియోగదారులకు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం కేంద్ర మంత్రివర్గం రూ.23,731 కోట్ల వ్యయంతో గోబర్ధన్ పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా దేశీయంగా కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తిని పెంచడంతో పాటు, దిగుమతి చేసుకునే సహజ వాయువుపై ఆధారపడటాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం. గోబర్ధన్ అంటే సేంద్రియ గ్యాస్. ఈ పథకాన్ని 2027 నుంచి 2036 ఆర్థిక సంవత్సరాల మధ్య అమలు చేయనున్నారు. దేశవ్యాప్తంగా సేంద్రీయ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తిని భారీగా పెంచడం, ఆ గ్యాస్‌ను సీఎన్‌జీ నెట్‌వర్క్‌లో వినియోగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. కంప్రెస్డ్ బయోగ్యాస్ ను పశువుల పేడ, పంట అవశేషాలు, పురపాలక వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, చెరకు కర్మాగారాల వ్యర్థాలు వంటి సేంద్రీయ పదార్థాల నుంచి ఉత్పత్తి చేస్తారు.

# వైసీపీ నేరగాళ్ల ముఠా

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్**

**బీసీలను గండెల్లో పెట్టుకుంటున్నాం**

**ప్రజల ఆశలు నిలబెట్టుకుంటూ పాలిస్తున్నాం**

**కుర్చీ కోసమే జగన్ అరాచక యాత్రలు**

**సొంత పార్టీ కార్యకర్తలను సైతం బలి తీసుకుంటున్నారు**

**బాధిత కుటుంబాలను కాకుండా హంతకులకు పరామర్శ**

**జగన్ వయస్సూ అయిపోయింది... ఆయన పని కూడా అయిపోయినట్లేనా**

**గొడ్డలి పార్టీని భూస్థాపితం చేయండి**

**ప్రజలకు మంత్రి సవిత పిలుపు**



**అమరావతి బ్యూరో చీఫ్ ఆగస్టు 8 నంది పత్రిక** కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల నుంచి ఏపీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు శ్రమిస్తుంటే, అధికారం కోసం తన క్రిమినల్ బ్యాచ్ తో జగన్ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. సొంత పార్టీ కార్యకర్తలను సైతం బలిపెడుతున్న నేరగాళ్ల ముఠా వైసీపీ అని తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వైసీపీని పునాదులతో సహా భూస్థాపితం చేయాలని ప్రజలకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో, విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. పరిశ్రమలను ఆహ్వానిస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భావితరాల భవిష్యత్తుకు బంగారు పునాదులు వేస్తున్నారన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు ఊరికే రావని, సీఎం చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి తరలొస్తున్నారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టులు నిర్మిస్తూనే.. ఒకవైపు 'రైజింగ్ రాయలసీమ', మరోవైపు ఉత్తరాంధ్ర అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి సవిత తెలిపారు గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మంత్రి సవిత మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్, సంపూర్ణ మద్యపాన నిషేధం, రూ.3 వేల పెన్షన్ అంటూ ప్రజలను దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. వచ్చేవారిని బెదిరించి, ఉన్న పరిశ్రమలను తరిమేసి రాష్ట్రాన్ని దశాబ్దాల వెనక్కి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 151 సీట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందన్నారు. హత్యా రాజకీయం, విధ్వంసం, దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించింది. బడుగు, బలహీన వర్గాలు, దళితులపై దౌర్జన్యాలు చేస్తూ రాష్ట్రాన్ని భూస్థాపితం చేశారని మండిపడ్డారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రానికి స్పష్టమైన రాజధాని ఉండాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుందని నమ్మి కూటమికి సంపూర్ణ మెజారిటీ కట్టబెట్టారన్నారు. ప్రజలు ఏ ఆశతోనైతే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారో, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు.

బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్మోహన్ రెడ్డి వాడుకున్నారన్నారని మంత్రి సవిత మండిపడ్డారు. నాటి మహానాయకుడు నందమూరి తారక రామారావు కాలం నుంచి నేటి లోకేష్ వరకు టీడీపీ ఎల్లప్పుడూ బలహీన వర్గాలను గుండెల్లో పెట్టుకుని ఆదుకుంటోందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనకు, ఈ రెండేళ్ల కూటమి సుపరిపాలనకు తేడాను ప్రజలు గమనిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం పరుగులు పెడుతోంది. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తున్నాం. శవయాత్రలు, పాదయాత్రల పేరుతో జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకునేలా రెచ్చగొడుతున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారన్నారు. వైసీపీ కార్యకర్తలు ఈ విషయాన్ని గ్రహించి అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం మతాలకు, ప్రాంతాలకు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు ఒక్కసారి ఆలోచించుకోవాలి. మీరు పాము పడగ కింద ఉన్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను వాడుకోవడం జగన్ కు అలవాటుగా మారిందన్నారు. వైసీపీ అంతర్గత విభేదాలతో జయవర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్, రాంబాబు, కడపలో జగన్ మేనమామ చేతుల్లో దస్తగిరి, మాచర్లలో పిన్నెల్లి వెంకట్రామరెడ్డి ముఠా చేతిలో చెన్నారెడ్డి బలయ్యారన్నారు. వివేకానంద రెడ్డి హత్య విషయం అందరికంటే ముందే జగన్‌కే తెలుసని వైఎస్ సునీత ఆనాడే తెలిపారన్నారు. అధికారం కోసం సొంత బాబాయినైనా, నమ్ముకున్న కార్యకర్తనైనా బలి తీసుకోవడానికి వైసీపీ వెనుకాడదని ఈ ఘటనలు రుజువు చేస్తున్నాయని మంత్రి సవిత తెలిపారు.లి వైసీపీ అనేది ఒక రాజకీయ పార్టీ కాదని, అది నేరస్తుల ముఠా అని మంత్రి సవిత మండిపడ్డారు. పలాసాలో పేద గొర్రెల కాపరి, నిరుపేద కుటుంబానికి చెందిన దానయ్య యాదవ్‌ను పొట్టనబెట్టుకుంటే, ఆ కుటుంబాన్ని జగన్ పరామర్శించలేదన్నారు. పైగా హంతకులను కలిసి భరోసా ఇస్తున్నారన్నారు. 'చనిపోయిన వ్యక్తికి 44 ఏళ్లు దాటాయంటూ జగన్ అపహాస్యం చేయడం సరికాదన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, అంబటి రాంబాబు, జోగి రమేష్ వయసెంత..మీ వయస్సు అయిపోయింది కదా... మీ పని అయిపోయినట్లేనా.. కుర్చీ ఎక్కడానికి, పదవులు అనుభవించడానికి మీ వయసులు సరిపోతాయా' అని ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తికి 44 ఏళు అని చిన్నచూపు చూస్తూ, నిందితులను కాపాడేందుకు ప్రయత్నించడం బీసీ, బడుగు, బలహీన వర్గాల పట్ల జగన్‌కున్న అసలైన నైజానికి నిదర్శనమని బయటపడిందన్నారు. జగన్ శ్రీకాకుళం పర్యటనలో వైసీపీ నేత చింత రవి ఏకంగా విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా పోలీసుపైనే దౌర్జన్యానికి పాల్పడితే, మాజీ మంత్రి అంబటి రాంబాబు చట్టాన్ని గేలిచేస్తూ పోలీసులపై నిత్యమూ దాడికి దిగుతున్నారన్నాని మంత్రి సవిత మండిపడ్డారు. బడుగు, బలహీన వర్గాలు అన్ని రంగాల్లో ఎదగడానికి తెలుగుదేశం పార్టీయే పునాది వేసిందని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ రెండేళ్లలోనే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి వేగవంతంగా సాగుతున్నాయన్నారు. వైసీపీ రెచ్చగొట్టే రాజకీయాలను బడుగు వర్గాలు తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే నేడు దేశంలోనే అత్యధికంగా పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు తరలివస్తున్నాయన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఎక్కువగా లబ్ధి పొందేది బడుగు, బలహీన వర్గాల యువతేనని తెలిపారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం పెట్టిన మొదటి సంతకం మెగా డిఎస్సీపైనే. కుల మతాలకు అతీతంగా, పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఈ మెగా డిఎస్సీ ద్వారా వేలాది మంది బీసీ, నిరుపేద నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించి లబ్ధి పొందారన్నారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే, అలజడులు రేపే గొడ్డలి పార్టీ ని ప్రజలంతా కలిసి శాశ్వతంగా భూస్థాపితం చేయాలని మంత్రిసవిత పిలుపునిచ్చారు.

## పేదలకు పెన్నిధి...సీఎం సహాయ నిధి...

**పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నాం...**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

**71 మందికి రూ.30,64,485ల విలువైన చెక్కుల అందజేత...**



**కొత్తపేట బ్యూరో చీఫ్ ఆగస్టు 8 నంది పత్రిక** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధిలా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శనివారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం తిరగకుండానే రెండోమారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. వైద్య చికిత్సల భారాన్ని భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 15 మందికి రూ.5,79,157ల విలువైన చెక్కులను, రావులపాలెం మండలానికి చెందిన 20మందికి రూ.8,04,295ల విలువైన చెక్కులను, కొత్తపేట మండలానికి చెందిన 17మందికి రూ.7,49,070ల విలువైన చెక్కులను ఆలమూరు మండలానికి చెందిన 19మందికి రూ.9,31,963ల విలువైన చెక్కులను మొత్తం 71 మందికి రూ.30,64,485ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో రీయింబర్స్ మెంట్ చెక్కులు 68 కాగా 3 ఎల్వోసీలు ఉన్నాయి.

## బొద్దింకల వేటలో రాహుల్ !

బొద్దింకలను బుట్టలో వేసుకోవడమెలా? ఇప్పుడు ఇదే ఆలోచనతో కాంగ్రెస్ అప్రకటిత అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రయత్నంలో తను ఉన్నారని చెప్పాలి. బొద్దింకలకు మద్దతుగా ఆయన కార్యక్రమాలు చేస్తున్నారు. నిజానికి ఈ బొద్దింకల వెనక కాంగ్రెస్ పార్టీ కూడా ఉందన్న టాక్ ఒకటి రాజధానిలో చక్కర్లు కొడుతోంది. మోడీని పడగొట్టాలంటే రాహుల్‌తో కావడం లేదు. ఆయన జనం దగ్గర పెద్దగా ప్రతిష్టను సంపాదించలేకపోయారు. యూపిఏ ప్రభుత్వం ఓడినప్పటి నుంచి నానా కష్టాలు పడ్డా లాభం లేకుండా పోతోంది. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని బాగా ప్రచారం చేయడంతో గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కొంత పుంజుకుంది. అయితే ఇది రాహుల్ నాయకత్వాన్ని పుంజుకునేంతగా మాత్రం కాదు. ఇప్పుడు ఇటీవల దేశంలో ఓ కుదుపు కుదిపిన బొదింకలను బుట్టలో వేసుకునే ప్రయత్నం లో ఉన్నారు. వారి ఆందోళనకు మద్దతుగా పార్లమెంట్‌లో పోరాడుతున్నారు. అలాగే వారితో కలసి పని చేసేందుకు ఉత్సాహ పడుతున్నారు. ఇటీవల ఉద్యమంలో పాల్గొన్న కొందరు విద్యార్థులతో కలసి మీడియా ముందుకు వచ్చారు. ప్రయాగ్ రాజ్‌లో జెన్‌జీలతో కలసి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కూడా ఓ క్రమపద్దతిలో మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలుగా గుర్తించాలి. తాజాగా రైతులు కూడా మళ్లీ రోడ్డెక్కబోతున్నారు.ఈ ఇద్దరిని కలిపితే వాలిలా తన బలం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే ఇటీవల రాహుల్ తన ఆహార్యాన్ని కూడా మార్చారు. జీన్స్, టి షర్ట్‌తోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఖద్దరు బట్టలను ఉత్తికి అవతల పడేశారు. యువతరం మనసులో ఏముందో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీ విధానాలు, నినాదాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితందీనిని రుజువు చేస్తోంది. ఎన్నికలు రాగానే సరికొత్త సంక్షేమ పథకాలను ప్రకటించి ఓటర్లకు డబ్బు పంచితే చాలన్న భావన ఇప్పటివరకు ఉండేది. తమిళనాడు ఎన్నికలు ఇందుకు భిన్నంగా ఫలితాలను ఇచ్చాయి. టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ డబ్బు పంచకుండాఇ, పెద్దగా ప్రకటనలు చేయకుండా ద్రవిడ పార్టీలను దెబ్బతీసారు. తమిళనాడులో యువతను ఆకట్టుకోవడం ద్వారా విజయ్ అధికారంలోకి వచ్చారు. విజయ్ కూడా ద్రవిడ పార్టీలతో పోటీపడి సంక్షేమ పథకాలు ప్రకటించినా ప్రజలు వాటి గురించి పట్టించుకోలేదు. నిజానికి నేటి తరానికి చెందిన యువత కేవలం సంక్షేమ పథకాలను మాత్రమే కోరుకోవడం లేదు. ప్రభుత్వంలో జవాబుదారీతనం కోరుకుంటున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం ఇప్పుడు లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. పాలకులు విలాసాలు పెరిగాయి. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క ఫైలు కూడా దానంతట అది కదిలే పరిస్థితి లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసు కుంటున్నాయి. అందుకే అవకాశం రాగానే మార్పును ఆహ్వానిస్తున్నారు. పరీక్షా పేపర్ల లీక్ విషయంలో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరించింది. తాము చేసే పనులే మంచివనే పరిస్థితికి మోడీ వచ్చేశారు. అందుకే ఆయన ప్రజల గుండెచప్పుడు వినలేకపోతున్నారు. జెన్‌జీ లంతా బొద్దింకల రూపంలో నిరసనలు తెలపడంతో కొంత సర్దుకున్నా, పూర్తిగా సర్దుకునేందుకు సిద్ధం కావడం లేదు. దీన్ని అవకాశంగా తీసుకుని రాహుల్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అందుకే దేశంలోని రాజకీయ పార్టీలు బొద్దింకల పేరు ఎత్తగానే భయపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు,ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. బొద్దింకల ఢిల్లీ ఆందోళన ఇందుకు తాజా ఉదాహరణ. ఈ బొద్దింకలను పట్టేస్తే..మనకు తిరుగు లేదని అందరూ ఆలోచన చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఓ అడుగు ముందుకు వేసి వారికి మద్దతుగా పోరాట పంథా అవలంబిస్తున్నారు. పార్లమెంట్ లోపలా, బయటా ఇప్పుడు, విద్యార్థులు, యువత గురించి గట్టిగా మాట్లాడు తున్నారు. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతాయని గుర్తించారు. ప్రధాని మోదీ కూడా సామాజిక మాధ్యమాల్లో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ ఘావత్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహాదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కారణంగా నేటి తరానికి దూరం అయ్యారు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోవడంలేదు. డెబ్బై అయిదేళు పైబడిన ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్‌గాంధీ యువతను ఆకట్టుకోలేకపోయారు. ఆలస్యంగా అయినా ఇప్పుడు రాహుల్ యువత గురించి ఆలోచి స్తున్నారు. అయితే బొద్దింకల పార్టీ రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. కేవలం ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తామని అభిజిత్ దీప్కే ప్రకటించారు. ఈ క్రమంలో రాహుల్ బుట్టలో పడతారా లేక సొంతగా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తారా అన్నది ముమ్ముందు తేలనుంది. ఓ వైపు రాజ్యాంగం బుక్, మరోవైపు బొద్దింకల ఎజెండాతో ముందుకు సాగడం ద్వారా జాతీయ స్థాయిలో విజయం సాధించి అధికారం చేపట్టాలన్న లక్ష్యంతో రాహుల్ సాగుతున్నారు.

## ఖతిరుమలలో నకిలీ ఆధార్ కార్డులతో గదులు పొంది అధిక ధరలకు విక్రయిస్తున్న రూమ్ దళారీల ముఠా అరెస్ట్.

**- ఆరుగురు నిందితులు అరెస్ట్.**

**- నకిలీ ఆధార్ కార్డులు, మార్ఫింగ్ చేసిన ఫొటోలు, సెల్‌ఫోన్లు స్వాధీనం.**

**- పోలీసుటీటీడీ విజిలెన్స్ సంయుక్తంగా ప్రత్యేక నిఘా, చర్యలు.**

**- రూమ్ దళారీలను నమ్మి మోసపోవద్దని భక్తులకు సూచన.**



**తిరుమల, బ్యూరో చీఫ్ ఆగస్టు 8 నంది పత్రిక:** తిరుమలలో భక్తులకు కేటాయించే గదులను నకిలీ ఆధార్ కార్డులు, మార్ఫింగ్ చేసిన ఫొటోలతో అక్రమంగా పొందుతూ, వాటిని టీటీడీ నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్న రూమ్ దళారీల ముఠాను తిరుమల ×× టౌన్ పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది సంయుక్తంగా అరెస్ట్ చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మరియు టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ మేరకు తిరుమలలో రూమ్ దళారీల అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, పోలీసు మరియు విజిలెన్స్ సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో ఆగస్టు 08న ఉదయం తిరుమల సి ఆర్ ఓ కార్యాలయం వద్ద అనుమానాస్పదంగా గదులు పొందేందుకు ప్రయత్నిస్తున్న ఆరుగురు వ్యక్తులను సిబ్బంది గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు ఒక ముఠాగా ఏర్పడి నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసి, వాటిలో ఫొటోలను మార్ఫింగ్ చేసి, వాటి ద్వారా టీటీడీ సి ఆర్ ఓ గదులు పొందుతున్నట్లు వెల్లడైంది.అనంతరం ఆ గదులను గదులు లభించని భక్తులకు టీటీడీ నిర్ణయించిన ధరల కంటే అధిక మొత్తానికి విక్రయిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు పోలీసుల విచారణలోవెల్లడైంది.అదేవిధంగా, తిరుమలలోని పిఎసి-5 వద్ద భక్తులు ఛార్జింగ్‌కు ఉంచిన సెల్‌ఫోన్లను దొంగతనం చేసినట్లు కూడా విచారణలో వెల్లడైంది.ఈ ఘటనకు సంబంధించి బి. శ్రీనివాస్ (46), ఇరప్ప కాలప్ప (43), విష్ణు వర్ధన్ (33), అమూల్ కుమార్ సింగ్ (27), ఎస్. ప్రకాష్ (39), పి. సందీప్ (20) అనే ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి గది బుకింగ్‌లు, నకిలీ గుర్తింపు పత్రాలకు సంబంధించిన కార్యకలాపాలకు ఉపయోగించిన సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల విచారణలో భాగంగా ఈ నెల 06న తెల్లవారుజామున తిరుమల ౹ూజ-5 వద్ద దొంగతనం చేసిన రెండు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.తిరుమలలో గదులను టీటీడీ అధికారిక కౌంటర్లు మరియు అధికారిక ఆన్‌లైన్ విధానాల ద్వారా మాత్రమే పొందాలని పోలీసులు సూచించారు. రూమ్ దళారీలను నమ్మి టీటీడీ నిర్ణయించిన ధరల కంటే అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి మోసపోవద్దని తెలిపారు.నకిలీ ఆధార్ కార్డులు లేదా ఇతర గుర్తింపు పత్రాల ద్వారా గదులు ఇప్పిస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని సూచించారు. రూమ్ దళారీల కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా భక్తులను మోసం చేసే ప్రయత్నాలు గుర్తించిన వెంటనే పోలీసు అత్యవసర సేవ 112 లేదా సంబంధిత టీటీడీ విజిలెన్స్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. భక్తుల భద్రత, సౌకర్యం మరియు తిరుమలలో పారదర్శకమైన సేవల పరిరక్షణకు పోలీసు మరియు టీటీడీ విజిలెన్స్ విభాగాలు సమన్వయంతో రూమ్ దళారీల అక్రమ కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు.

## అరుణాచల్‌పై చైనా కుట్రలకు చెక్

భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాలను తమవిగా చెప్పుకునే చైనాకు భారత్ గట్టి కౌంటర్ ఇచ్చింది. ఆ రాష్ట్రంలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లు, ఒక సరస్సు సహా 27 కీలక ప్రాంతాలతో కూడిన సవివరమైన ప్రామాణిక మ్యాప్‌ను సర్వే ఆఫ్ ఇండియా విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య సరిహద్దుకు సంబంధించి పూర్తి క్లారిటీతో ఈ మ్యాప్‌ను విడుదల చేసింది. అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపుల తరువాత ఈ మ్యాప్‌ను ఖరారు చేసినట్టు హోంశాఖ తెలిపింది. తాజా మ్యాప్‌తో ప్రజలకు మరింత అవగాహన పెరుగుతుందని సర్వే ఆఫ్ ఇండియా చెప్పింది. మ్యాప్‌లో తాజాగా చేర్చిన 27 ప్రాంతాల్లో సరిహద్దున ఉన్న మూడు ప్రాంతాలకు (సుబన్‌సిరి జిల్లా) వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. అదే జిల్లాలోని నాలుగు మౌంటెయిన్ పాస్‌లను కూడా మ్యాప్‌లో చూపించారు. ఈ ప్రాంతాలన్నీ మిలిటరీ మ్యాపుల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నప్పటికీ సర్వే ఆఫ్ ఇండియా మ్యాపులో వీటిని స్పష్టంగా చూపించడమంటే చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చినట్టేనని సంబంధిత వర్గాలు తెలిపాయి. మ్యాపులో చూపించిన పలు ప్రాంతాల్లో చైనా, భారత్ దళాల మధ్య ఘర్షణలు జరిగాయి. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలిచే చైనా ఆ రాష్ట్రంలోని 23 ప్రాంతాలకు కొత్త పేర్లను ఖరారు చేస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ చర్యలతో క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు ఉండవని చైనాకు భారత్ అప్పట్లోనే గట్టి కౌంటర్ ఇచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగంగానే ఉంటుందని స్పష్టం చేసింది. చైనా, భారత్‌ల మధ్య సరిహద్దు రేఖ మెక్‌మెహన్ లైన్ టిబెట్, అరుణాచల్ ప్రదేశ్‌ను వేరు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రదేశాలకు భారత్ కొత్త పేర్లను పెట్టింది. కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెడుతున్న నేపథ్యంలో.. దానికి కౌంటర్‌గా ఇండియా కూడా కొత్త పేర్లను ఖరారు చేసింది. భారతీయ మ్యాప్‌లో సుమారు 27 ప్రదేశాలను గుర్తించి .. వాటికి ఇండియా కొత్త పేర్లను పెట్టింది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లో ఆ ప్రదేశాలను గుర్తించారు. స్థానికులు గుర్తుపట్టే రీతిలో ఆ పేర్లను పెట్టినట్లు ప్రకటనలో తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రదేశాలకు చైనా పేర్లు పెట్టడాన్ని భారత్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే.

వాస్తవాధీన రేఖ వెంట ఉన్న లాంగ్ జూ ప్రాంతం కూడా కొత్తగా పేరు పెట్టిన ప్రదేశంలో ఉన్నది. ఇక్కడే 1959లో ఇండియా, చైనా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ ప్రాంతంలోకి చైనా దళాలు ఎంటర్ అయ్యాయి. లాంగ్ జూ సమీపంలో ఉన్న మాజా అనే గ్రామాన్ని కూడా కొత్త మ్యాప్‌లో మార్క్ చేశారు. ఇది అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో ఉన్నది.

## మళ్లీ బంగారం ధరల పరుగు

గత కొద్దిరోజుల నుంచి బంగారం ధరలు మళ్లీ వరుసగా పెరుగుతూ పోతున్నాయి. కూడా బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1090 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 1000 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 820 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,52,350 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,39,650 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,14,260 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

## భక్తిశ్రద్ధలతో శ్రీ అక్షర పాఠశాలలో బోనాలు




తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను శ్రీ అక్షర పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యా యులు భక్తి శ్రద్ధలతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి పోతరాజు, శివసత్తుల వేషధారణల తో నృత్యాలను చేసి పలువురని ఆకట్టుకున్నారు. ముత్యాలమ్మ ఆలయానికి బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జరీకోట్ సుభాష్ మాట్లాడుతూ.. తెలంగాణ లోనే బోనాల పండుగ ఎంతో గొప్ప పండుగ అని అన్నారు. పండుగ ప్రాముఖ్యత, సాంస్కృతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయికుమార్, ఉపాధ్యాయులు మధు, సంతోష్, మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కొండముచ్చు మృతి



మండలంలోని ఎల్వి గ్రామంలో కొండముచ్చుకు హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు శనివారం సబ్ స్టేషన్ సమీపంలో కొండముచ్చును కుక్కలు వెంబడించగా ఆ భయంతో పరిగెత్తి సబ్ స్టేషన్ లో ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కింది విద్యుత్ తీగలకు తగిలి షాక్ తో మృతి చెందింది హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. లైన్ మెన్ దీలిప్, పంచాయతీ సిబ్బంది జ్ఞాను,మారొతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల హాస్టల్‌లో సమస్యలను వెంటనే పరిష్కరించాలి: రవి గౌడ్



బోనాల హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న అన్నంలో పురుగులు వస్తున్నాయని, వాష్‌రూమ్‌లు అధ్వానంగా ఉండటంతోపాటు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారని తెలిపారు. తల్లిదండ్రులతో కలిసి హాస్టల్‌ను పరిశీలించిన రవి గౌడ్, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే టీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, సదుల శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొదురుపాక బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల పరిధిలోని మిడ్ మానేరు కొదురుపాక బ్రిడ్జి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండగా, మృతుడు షర్టు, ప్యాంటు ధరించి ఉన్నట్లు బోయినపల్లి పోలీసులు తెలిపారు.మృతుడి వయస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినా, లేదా తమకు సంబంధించిన వ్యక్తి ఆచూకీ తెలియకపోతే వెంటనే బోయినపల్లి పోలీసులను సంప్రదించాలని సూచించారు. సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు:8712656418, 8712537532 బోయినపల్లి పోలీసులు.



# మీ పనితీరులో జవాబుదారీతనం ఎక్కడ?





## ఎంపీడీవో పై కలెక్టర్ ఆగ్రహం

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఆగస్టు 8 :** ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి అర్జీదారులు సమర్పించే దరఖాస్తులు మళ్లీ రిపీట్ అవుతూ ఉన్నాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? సమస్యల పరిష్కార విషయంలో మీరు శ్రద్ధ వహించడం లేదు. ఈ విషయంపై ఇలాగే వ్యవహరిస్తే నీపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంపీ డివో గాయత్రి పై జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రజలు తమ సమస్యలను పరిష్కార వేదికలో ప్రస్తావించినప్పుడు వాటి పట్ల సానుకూలంగా స్పందించాలి. ఈ విషయంలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు అంటూ కలెక్టర్ ఎంపీడీవో పై ఆగ్రహించినట్లుగా తెలుస్తోంది. బండి ఆత్మకూరు మండలంలో చిన్నపాటి సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. సమస్యలు అధికారుల దృష్టికి వచ్చినప్పుడు ఆ ప్రాంతాన్ని సందర్శించడం, సమస్య పరిష్కారం అయ్యింది అంటూ ఫైల్ ను క్లోజ్ చేయడం సర్వసాధారణంగా జరుగుతూ ఉంది. సమస్యలు పరిష్కరించినప్పుడు పరిష్కార వేదిక ఎందుకంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో చిన్నపాటి సమస్యలు కూడా ఆమె దృష్టికి వచ్చాయి. బండి ఆత్మకూర్ వీకర్ సెక్షన్ ఈ కాలనీలో రెండు సంవత్సరాల క్రితం డ్రైనేజీ కాలువను నిర్మించారు. విచిత్రం ఏమిటంటే రోడ్డుకు రెండు వైపులా డ్రైనేజీ నిర్మించాల్సి ఉండగా అధికారులు ఒకవైపు మాత్రమే డ్రైనేజీని నిర్మించారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి పలుమార్లు తెచ్చిన ప్రయోజనం శూన్యం. బండి ఆత్మకూరు నుండి ఎర్రగుంట్ల మీదుగా వెళ్లే రోడ్డు మార్గం గుంతలమయంతో అస్తవ్యస్తంగా మారింది. సీజన్లో ఈ ప్రాంతం నుండి రైతులు ధాన్యం తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై పిజిఆర్ఎస్ ( ఎన్ ఎన్ డి 202604 131778) రైతులు ఫిర్యాదు చేశారు. అయితే ఈ మార్గాన్ని పరిశీలించిన అధికారులు రోడ్డు బాగానే ఉందంటూ దరఖాస్తులను క్లోజ్ చేశారు. గ్రామంలో పందుల సంచారం అధికంగా ఉందని, వాహనదారులకు పందులు అడ్డుపడుతూ ఉండటం వల్ల ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఫిర్యాదు చేశారు. గ్రామంలో చెత్తాచెదారాన్ని ఎత్తివేయకుండా ఎక్కడికక్కడ అంటూ పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కాంపౌండ్ బయటకు ఉన్న కారణంగా ప్రయాణికులకు ఇబ్బందిగా మారిందని పి జి ఆర్ ఎస్ ( ఎన్ ఎన్ డి 20260041321391) 2026 ఏప్రిల్ 13న పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో ఎలాంటి చర్యలు లేవు. గ్రామంలోని కుమ్మరిపేటలో 12 సంవత్సరాల నుండి రోడ్డుపై నీరు నిల్వ ఉంటుంది. ఈ విషయంపై( ఎన్ ఎన్ డి 202506022422) ద్వారా ఫిర్యాదు అందింది. అధికారులు ఈ విషయంపై రావడం పోవడం తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. లింగాపురం గ్రామంలో ముస్లింలు ఎవరైనా వ్యక్తులు చనిపోయినప్పుడు స్మశాన వాటికకు తీసుకొని వెళ్లాలంటే గ్రామంలోని గుంపెన వాగు ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటుంది. ఈ కారణంగా ముస్లిం సోదరులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కారణానికి వెళ్లాలంటే గాలి చెన్నై పాలెం గ్రామం మద్దిలేటి వాగు వంతెనను దాటి వెళ్లాల్సి ఉంది. దీనిపై ఇప్పటికే పలు ఫిర్యాదులు వచ్చినప్పటికీ పరిష్కారం మాత్రం శూన్యం. చిన్నపాటి సమస్యలను పరిష్కరించినప్పుడు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు**

బండి ఆత్మకూరు లోని కుందునది వంతెన పై ప్రహరీ లేకపోవడంతో ప్రజలు ఏళ్ల తరబడి నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలామంది వంతెన పై పడి ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి వంతెన ఇరు ప్రక్కల ఇనుప కడ్డీలను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించినందుకు కలెక్టర్కు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా పరమటూరు భోజనం కాకనూరు వెలుగోడు మండలం మాధవరం నంద్యాల మండలం భీమవరం వంతెనలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పరిష్కార వేదికలో ఫిర్యాదులు అందాయి.




## కోర్టు ధిక్కార నేరానికి పాల్పడుతున్న కరణం రామనారాయణ రావు.



**శిరివెళ్ల (నంది పత్రిక)–** సిరివెళ మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో గల రెవెన్యూ పొలాలలో సమస్య కోర్టు పరిధిలో ఉండగా ఇంజక్షన్ ఆర్డర్ ఉత్తర్వులు ఉండగా కరణం రామ నారాయణరావు అను వ్యక్తి లేనిపోని రాద్ధాంతం చేస్తూ కోర్టు ఉత్తర్వులను లెక్క చేయడం లేదని భాధిత రైతులు సారెడ్డి బ్రదర్స్ అను రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంట పొలాలలో రాస్తా ఉందని సరిహద్దులు అక్కడ ఇక్కడ ఉన్నాయంటూ కోర్టు పరిధిలో ఉన్న పొలంలోకి అక్రమంగా జెసిబి కార్ల తో వచ్చి ప్రవేశించి కోర్టు ధిక్కార నేరానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో పొలం రాస్తా విషయంలో అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయగా గౌరవ ఆళ్లగడ్డ న్యాయస్థానంను వకీలు ద్వారా తమ దస్తావేజులు చూపించి ఆశ్రయించగా గౌరవ న్యాయస్థానం వారు ×ూా 308 /2026, ూూ చీూ 266/2026 కేసులో ఇంజక్షన్ ఆర్డర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు రైతులు సారెడ్డి బ్రదర్స్ పేర్కొన్నారు. గౌరవనీయులైన పోలీసు శాఖ వారు రెవెన్యూ శాఖ వారు స్పందించి కరణం రామనారాయణ అను వ్యక్తి కోర్టు ఉత్తర్వులను దిక్కరించకుండా ఇతరులను వెంటపెట్టుకొని వచ్చి పొలాల్లో దౌర్జన్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సారెడ్డి బ్రదర్స్ కోరారు.





## మెగా డీఎస్సీ.. దగా డిఎస్సి. మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి..



**చాగలమర్రి ఆగస్టు 8 నంది పత్రిక** మెగా డీఎస్సీ అంటూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను దగా చేసిందని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. శనివారం దీక్ష శిబిరానికి హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సూపర్ సిక్స్, సూపర్ హిట్ ప్రచారం చేస్తూ హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను, రైతులను, మహిళలను మోసం చేసి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం కుంటి సాకులు చెబుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, చక్రం బీడీ అధినేత మహమ్మద్ షబ్బీర్, మాజీ ఎంపీపీ వీరభద్రుడు, కుమార్ రెడ్డి, గణేష్ రెడ్డి, శేషు రమేష్, రామ్ గురు రెడ్డి వైసిపి యువ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల టవర్స్: దరఖాస్తుకు మరో రెండు రోజులే గడువు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉందని హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, కమిషనర్ వీపీ గౌతమ్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అర్హులైన పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మించనున్న 7,680 ఎల్ఐజీ ఇళ్ల కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తోంది. దరఖాస్తుల సమర్పణకు ఆగస్టు 10 (సోమవారం) ఆఖరు తేదీ అని అధికారులు తెలిపారు. శనివారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35,125 దరఖాస్తులు వచ్చినట్లు వీపీ గౌతమ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కింద ఒక్కో ఫ్లాట్ నిర్మాణ వ్యయం రూ. 11 లక్షలు కాగా, ప్రభుత్వం రూ. 5 లక్షల సబ్సిడీ అందిస్తోంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఆగస్టు 30న కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. లాటరీలో ఎంపికైన వారికి ఏడాదిలోపు ఇళ్లను నిర్మించి అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. లాటరీలో ఇల్లు కేటాయించని దరఖాస్తుదారులు చెల్లించిన రూ. 10,000 డిపాజిట్ ఫీజును తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని అధికారులు భరోసా ఇచ్చారు.

## ఎగువ మానేరు ప్రాజెక్ట్ ప్రవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజలకు స్థానిక ఎస్సై శ్రీకాంత్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఎగువ మానేరు పరీవాహక ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎగువ మానేరు ప్రాజెక్ట్ మత్తడి పైనుంచి వరద నీరు విడుదలయ్యే అవకాశం ఉంది ఈనేపథ్యంలో వాగు పరివాక ప్రాంత రైతులు పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వాగు వైపు వెళ్లరాదు. అలాగే వాగు దాటేందుకు ప్రయత్నించకూడదు. వాగు పరిసర ప్రాంతాల్లో పశువులను మేత కోసం అవతలి గట్టుకు తీసుకువెళ్లడం, వాగు ఒడ్డున కట్టివేయడం వంటి చర్యలు కూడా చేయరాదు. తల్లిదండ్రులు చిన్నారులను వాగుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలు పాటిస్తూ తమ ప్రాణాలు, ఆస్తులను కాపాడుకోవాలని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# సింగూర్ నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించాలి

సింగూర్ జలాశయంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే వినియోగిస్తూ, రానున్న వర్షాలను సద్వినియోగం చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శనివారం నిజామాబాద్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధ్యక్షతన నిర్వహించిన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వర్చువల్ విధానం ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, సింగూర్ జలాశయంలో ప్రస్తుతం 4.140 టీఎంసీల నీరు నిల్వ ఉందని, జలాశయానికి మరమ్మతులు చేపడుతున్నందున పూర్తి సామర్థ్యం మేరకు నీటిని నిల్వ చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ సుమారు 60 నుంచి 90 రోజుల వరకు తాగునీటి అవసరాలను తీర్చగలదని తెలిపారు. రానున్న రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సింగూర్ జలాశయంలో మరో 4 టీఎంసీల వరకు వరద నీటిని నిల్వ చేసుకునేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రానున్న ఐదారు నెలల పాటు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు.

**జలసిరి కార్యక్రమాల ద్వారా భూగర్భ జలాల పెంపు**



వర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే లక్ష్యంతో కామారెడ్డి జిల్లాలో జలసిరి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టాలను పెంచేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అలాగే కామారెడ్డి జిల్లాలోని కౌలాస్ నాలా, పోచారం ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటిమట్టాన్ని సంతరించుకున్నాయని తెలిపారు. ఆయకట్టు పరిధిలోని పంటలకు సాగునీటిని అందించేందుకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి నిర్వహణ, పంటల ప్రణాళికపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని నిజాంసాగర్, శ్రీరాంసాగర్, సింగూర్, కౌలాస్ నాలా, పోచారం, రామడుగు తదితర జలాశయాల నీటి నిల్వల పరిస్థితి, ఆయకట్టు పంటలకు సాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా రెవెన్యూ అధికారి గీత, నీటి పారుదల, భూగర్భ జలాలు, వ్యవసాయ, ఉద్యానవన కామారెడ్డి అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి. కామారెడ్డి వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి. శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన సొసైటీ చైర్మన్ చిందల శ్రీనివాస్ రెడ్డి నీ సన్మానించిన షబ్బీర్



కామారెడ్డి మండలం నూతన వ్యవసాయ సహకార సంఘంచైర్మన్ గా చిందల శ్రీనివాస్ రెడ్డి నియమితులైన్నారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసి సొసైటీ చైర్మన్ గా నియమించినందుకు షబ్బీర్ అలీ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి మండల అధ్యక్షులు రాజగౌడ్, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, రాజు, రాజేష్, సీతారాం నాయక్, రమేష్ నాయక్, రమేష్, వెంకటేశ్వర్, సాయిలు, లింగం, కుమార్ గౌడ్ తతిదారులు పాల్గొన్నారు.

## ఇంటి నంబర్ సృష్టించిన ఐదుగురి అరెస్ట్

ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలో నకిలీ ఇంటి నంబర్, పన్ను అంచనా పత్రం సృష్టించి మోసానికి పాల్పడిన ఐదుగురిని ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై పెద్దాపూర్ పంచాయతీ కార్యదర్శి నాగెల్లి అలియాస్ మారపెల్లి సంపూర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. పెద్దాపూర్‌కు చెందిన బలభద్ర రాంబాబు తన ఖాళీ స్థలాన్ని విక్రయించేందుకు ప్రయత్నించాడు. ఆ స్థలానికి ఇంటి నంబర్ లేకపోవడంతో త్వరగా నంబర్ పొందేందుకు కంప్యూటర్ ఆపరేటర్ బారుపట్ల సురేష్‌ను సంప్రదించాడు. సురేష్ రూ.10 వేల తీసుకుని 4-168/1 నంబర్, అసెస్‌మెంట్ నంబర్ 944తో ఇంటి పన్ను పత్రాన్ని తయారు చేయించాడు.దఈ క్రమంలో సురేష్, గెడిపె రమేష్ ద్వారా సుందరి ఉదయ్‌కుమార్‌ను సంప్రదించగా, అతను తన సహోద్యోగి మహమ్మద్ అజీజ్ సహాయంతో తెలంగాణ ఈ-పంచాయతీ వెబ్‌సైట్‌లో నకిలీ వివరాలను రూపొందించినట్లు పోలీసులు తెలిపారు. నకిలీ పత్రాన్ని వాట్సాప్ ద్వారా బలభద్ర రాంబాబుకు పంపినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు బలభద్ర రాంబాబుతో పాటు కంప్యూటర్ ఆపరేటర్లు బారుపట్ల సురేష్, గెడిపె రమేష్, సుందరి ఉదయ్‌కుమార్, మహమ్మద్ అజీజ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాలి

పీడిత, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన తెలంగాణ బంధువు పండుగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బీసీ జేఏసీ కన్వీనర్ బద్రబోయిన సైదులు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పండుగ సాయన్న జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించి అణగారిన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పండుగ సాయన్న జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు.ఆనాడే పెత్తందారులను ఎదిరించి పేద, బడుగు బలహీన వర్గాలకు విముక్తి కల్పించేందుకు పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించి, సామాజికంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు బడుగు బలహీన వర్గాలకు చెందిన మహనీయుల చరిత్రను ప్రభుత్వాలు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పండుగ సాయన్న వంటి మహనీయుల జీవిత చరిత్రలను అధికారికంగా నమోదు చేసి భావితరాలకు అందించాలని కోరారు.తక్షణమే ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని పాఠ్యపుస్తకాల్లో పండుగ సాయన్న జీవిత చరిత్రను చేర్చి, ఆయన పోరాట స్ఫూర్తిని విద్యార్థులకు, భావితరాలకు పరిచయం చేయాలని కోరారు.పండుగ సాయన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభు త్వం అధికారికంగా



నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆశయాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలను రేపటి తరానికి అందిం చేందుకు బీసీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు బైరోజు మదనాచారి బీసీ చేసిన నాయకులు కూరాకుల శ్యాంసుందర్ కక్కిరేణి నాగేంద్రబాబు ముత్యం నాగేంద్రబాబు యోగి వీరు నరేష్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం



అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పిస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిం చనున్నట్లు పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ ఆధ్వర్యంలో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. . మధ్యాహ్నం ఒంటి గంటకు పురపాలక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు. సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించి నప్పటికీ దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, భూమిలేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు దళితుల సమ స్యలను పరిష్కరించాలని కోరారు.హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. బహి రంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామా ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలుతరలి రావాలని కోరారు.ఈ కార్యక్ర మంలో జాతీయ ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు మిద్దె వెంకటయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల వెంకన్న మాదిగ, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పాల్వాయి సూరయ్య మాదిగ, జిల్లా నాయకులు మొండికత్తి లింగయ్య మాదిగ, కందుకూరు నాగేశ్వరరావు మాదిగ, ఉప్పల వినోద్ మాదిగ, నారకట్ల ప్రసాద్ మాదిగ, పంది ఏసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలి





టీబీ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణం లోని 9వ వార్డులోని పాత ఫైర్ స్టేషన్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన టీబీ నిర్ధారణ పరీక్షలు, చిన్నారుల నెలవారీ టీకా కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న పాల్గొన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను క్రమం తప్పకుండా వాడుతూ టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరి ంచాలని కోరారు.అదేవిధంగా చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలను ప్రతి తల్లిదండ్రులు సకాలంలో వేయించాలని సూచిం చారు. నిర్ణీత సమయంలో టీకాలు వేయించడం ద్వారా పిల్లలను పలు వ్యాధుల నుంచి రక్షించవచ్చని తెలిపారు. టీకాలు పిల్లల హక్కు కాగా, వాటిని సకాలంలో వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొ న్నారు. వార్డులోని ప్రతి కుటుంబం ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ పిలుపు నిచ్చారు. ప్రజల ఆరోగ్య పరిర క్షణకు వైద్య ఆరోగ్య శాఖతో కలిసి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.

## షబ్బీర్ అలీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ కూల్చివేత



మెదక్ జిల్లానార్సింగి మండలం జాప్తి శివనూరు గ్రామంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి చెందిన ఫార్మ్ హౌస్ ప్రహరీపై ఆ గ్రామస్థులు దాడి చేశారు. తమ పంట పొలాలకు వెళ్లకుండా దారిలో ఫార్మ్ హౌస్ ప్రహరీని కట్టారని ఆరోపిస్తూ గ్రామస్థులు కాంపౌండ్ గోడను కూల్చివేశారు. ఈ విషయాన్ని పలుమార్లు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లినప్పటికి స్పందించలేదని గ్రామస్థులు ఆరోపించారు. తమ పొలాల్లోకి వెళ్లే దారి లేక, షబ్బీర్ అలీ నుంచి స్పందన రాకపోవడంతో కాంపౌండ్ కూల్చేయడం జరిగిందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇకనైనా తమ పొలాల్లోకి దారి ఇవ్వకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ఘటన పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల వరుస వివాదాలు షబ్బీర్ అలీని చుట్టుముడుతుండగా తాజాగా ఈ ఘటన ఎటువైపు దారి తీస్తుందోనన్న చర్చ సాగుతోంది. అయితే కాంపౌండ్ కూల్చివేసిన ఘటనపై ఇప్పటి వరకు షబ్బీర్ అలీ స్పందించలేదు. దీనిపై ఆయన ఎలా స్పందిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఘనంగా కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుని, ఆలేరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కల్లూరి రామచంద్రారెడ్డి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులతో ఆయురా రోగ్యాలతో నూరేళ్ల జీవించాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ యాట శివ,బి ఆర్ ఎస్ ఆలేర్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, జిల్లా నాయకులు కొలుపుల హరినాథ్, బీజన మధు, పాకాల హరీష్, బాలస్వామి, రాములు, రామకృష్ణ, జయ, కొండే సంపత్, జెల్లీ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





## రహదారి పై నిలిచిన నీటి కుంటలో కుర్చోని నిరసన తెలిపిన వార్డు కౌన్సిలర్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాత్రి కురిసిన వర్షంనికి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి కరీంనగర్ జాతీయ రహదారి అయిన స్టేషన్ రోడ్డు లోని పోలీస్ స్టేషన్ ముందు వరద నీరు ఎటు వైపు కుడా వెళ్లకుండా ఒక ప్రదాన రహదారి ఒక కుంటను, ఒక చెరువును తలపిస్తు రహదారి వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఇట్టి వరద నీటి కుంట వల్లన ప్రమాదాలకు గురవుతున్నారు ఇట్టి నీటి కుంటతో ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇదే దారిలో ఉంది రోగులు, క్షతగాత్రులు ఎమర్జెన్సీ సమయంలో 108 వాహనం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఇతర వాహనాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు విలువైన ప్రాణాలు సైతం గాల్లో కలిసిపోతున్నాయి కామారెడ్డి కరీంనగర్ ప్రదాన రహదారి ఇది ఒక్కటే కావున సమస్యను తోందరగా యుద్ధప్రాతిపదికన పరిష్కరించడానికి అదికారులు చర్యలు తీసుకోవాలి అధికారులు ఇట్టి సమస్యను పరిష్కరించకుంటే అక్కడే దీక్ష చేపడతానని ఆయన అన్నారు.

# రజక వృత్తిదారులను ఆదుకోవాలి



గత ప్రభుత్వ హయాంలో రజక వృత్తిదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని లాండ్రీ షాపులు, సెలూన్లు, దోబీఘా ట్లకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబడింది. ఈ పథకం వల్ల వృత్తిపై ఆధారపడి జీవి స్తున్న వేలాది రజక కుటుంబాలకు కొంత ఆర్థిక ఉపశ మనం లభించింది.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వం అమలు చేసిన ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన విద్యుత్ బిల్లుల బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం ద ని, విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో రజక వృత్తిదా రులు ఆందోళనకు గురవుతున్నారని కొల్లాపూర్ రజక వృత్తిదారుల సమాఖ్యఅడ్వకేట్ ఆర్. కురుమూర్తి ప్రభు త్వానికి శనివారం ఒక ప్రకట నలో తెలియజేశారు. రజకులు సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ తమ కుటుం బాలను పోషించు కుంటున్నారని, ఇప్పటికే పెరిగిన జీవన వ్యయాలతో ఇబ్బందులు పడుతున్న వారికి విద్యుత్ బిల్లుల భారం మరింత ఆర్థిక సమస్యలకు దారితీస్తుం దన్నారు. గత ప్రభుత్వం ప్రకటించి అమలు చేసిన ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించిన విద్యుత్ బకాయిలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలి, అంతేకా కుండా లాండ్రీ షాపులు, సెలూన్లు, దోబీఘాట్లకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఎటువంటి షరతులు లేకుండా కొనసా గించాలని డిమాండ్ చేశారు.రజక వృత్తిదారుల సంక్షే మాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, విద్యుత్ శాఖకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేసి, రజక వృత్తిదారులపై విద్యుత్ బిల్లుల భారం పడకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ బకాయిలను చెల్లించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించకపోతే, రజక వృత్తి దారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రజాస్వామ్య పద్ధతిలో తదుపరి ఉద్యమ కార్యాచరణను చేపడతామని కొల్లాపూర్ రజక వృత్తిదారుల సమాఖ్య తరపున స్పష్టం చేశారు.

## వల్లంపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను నగరపాలక సంస్థ కరీంనగర్ మూడవ డివిజన్ పరిధిలోని వల్లంపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ సాదినేని లావణ్య– మునిందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినంద నీయమన్నారు.ఈ సందర్భంగా అలకరించిన బోనాలతో ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కనకలక్ష్మి, అంజమ్మ, ఆశా కార్యకర్త మమత, ఆర్పి కనకలక్ష్మి, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో విద్యా వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ



నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారు. విద్యను సామాజిక మార్పుకు మూలస్తంభంగా భావించిన ఆయన, తన సొంత నిధులతో విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. గత విద్యా సంవత్సరం 35 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన విద్యా వాలంటీర్ల వ్యవస్థ విశేష ఫలితాలను అందించింది. విద్యార్థుల హాజరు పెరగడం, అభ్యాస నైపుణ్యాలు మెరుగు పడడం, బలహీన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెరగ డం వంటి సానుకూల మార్పులు కనిపించాయి. ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని విస్తరించి నియోజక వర్గంలోని వంద ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, విద్యావంతులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి, పారదర్శకంగా ప్రత్యేక ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహిం చారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించి, 100 మంది విద్యా వాలంటీర్లను ఎంపిక చేసి, వారికి సమగ్ర శిక్షణ అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొంది ంచారు. ఆగస్టు 8, 9, 10 తేదీలలో మూడు రోజుల పాటు మహబూబ్ నగర్ ఫస్ట్ శిక్షణ కేంద్రంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. నిష్ణాతు లైన అధ్యాపకుల బృందం ఆధ్వర్యంలో బోధన పద్ధతులు, విద్యార్థుల మానసిక స్థితి అవగాహన, సబ్జెక్ట్‌పై పట్టు పెంపు, డిజిటల్ లెర్నింగ్ విధానాలు వంటి అంశాలపై విస్తృతంగా శిక్షణ అందిస్తు న్నారు.మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సమర్థవం తంగా కొనసాగుతోంది. వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో మొదటి రోజు శిక్షణ తరగతులు సజావుగా జరిగాయి. వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన నైపుణ్యాలను అభ్యసిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడటమే కాకుండా, పేద, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశాలు పెరుగుతాయని స్థానికులు మరియు విద్యావేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మహబూబ్ నగర్ ఫస్ట్ చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలవనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మొదటి రోజు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందం రజిత (SGT), హిమాబిందు,(SGT )సురేష్,(SGT )ముస్తాక్,(SA మ్యాథ్స్ ), శ్రీనయ్య (SA సోషల్), శ్రీకాంత్ (SA సోషల్), సుష్మిత (SA సైన్స్), , వెంకటయ్య(SA SOCIAL) , శ్రీనివాస్ (సైకాలజిస్ట్), ఫస్సియొద్దిన్(మ్యాథ్స్ ) తదితరులు ఉన్నారు.



## కుట్లు లేకుండానే గాయాలు మాయం.. ఐఐసీటీ సరికొత్త ఆవిష్కరణ!

శస్త్రచికిత్సల సమయంలో గాయాలు త్వరగా మానేందుకు, కుట్ల అవసరాన్ని తగ్గించేలా హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్–ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) వినూత్నమైన స్వదేశీ సర్జికల్ గ్లూ (జిగురు)ను అభివృద్ధి చేసింది.

నంది పత్రిక
ఆదివారం 09 - 08 -2026

## హైడ్రా జాబ్స్ కోసం భారీ క్యూ.. సరూర్‌నగర్‌లో రద్దీ



హైదరాబాద్‌లో హైడ్రా ఉద్యోగాల కోసం యువత భారీగా తరలిరావడంతో సరూర్‌నగర్‌లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎల్బీనగర్ పరిధిలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వద్ద ఉదయం నుంచే ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు చేరుకున్నారు. సమయం గడిచేకొద్దీ అభ్యర్థుల సంఖ్య పెరగడంతో స్టేడియం పరిసరాల్లో భారీగా రద్దీ ఏర్పడింది. ఉద్యోగాల కోసం వచ్చిన యువత పెద్ద సంఖ్యలో క్యూ లైన్లలో నిల్చున్నారు. హైడ్రా ఉద్యోగాల భర్తీకి అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసి, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. భారీగా యువత తరలిరావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్టేడియం వద్ద భద్రతను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటంతో పరిస్థితిని పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఉద్యోగాల కోసం పెద్ద సంఖ్యలో యువత తరలిరావడం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## ఘట్‌కేసర్‌లో యువతి మిస్సింగ్



హైదరాబాద్ శివార్లలోని ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 20 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. మధ్యప్రదేశ్‌కు చెందిన రోషిణి అస్తానే కనిపించకుండా పోవడంతో ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఘట్‌కేసర్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి యువతి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లా, లాంజీ మండలం, నింటోలా గ్రామానికి చెందిన అనిత అస్తానే (42) తన కుమార్తె రోషిణితో కలిసి ఉపాధి కోసం కొంతకాలం క్రితం ఘట్‌కేసర్‌కు వచ్చింది. ప్రస్తుతం వీరు బుగ్గబాయి ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. అనిత కూలీ పనులు చేస్తుండగా.. ఆమె కుమార్తె రోషిణి ఘట్‌కేసర్‌లోని కృష్ణ మార్ట్‌లో ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 6న ఉదయం సుమారు 9 గంటల సమయంలో రోషిణి విధులకు వెళ్లింది. అయితే సాధారణ సమయానికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఆమెను సంప్రదించేందుకు ప్రయత్ని ంచగా రోషిణి ఉపయోగించే రెండు మొబైల్ ఫోన్లు స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె పనిచేసే కృష్ణ మార్ట్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో గాలించారు. బంధువులు, స్నేహితులు, పరిచయస్తులను సంప్రదిం చినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. చివరకు రోషిణి తల్లి అనిత అస్తానే ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువతి ఎక్కడికి వెళ్లింది, ఆమె అదృశ్యానికి కారణాలేమిటనే కోణాల్లో పోలీ సులు ఆరా తీస్తున్నారు. రోషిణి ఆచూకీ లేదా ఆమెకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన వారు వెంటనే ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం 11 మందిని కాపాడిన ఫైర్ సిబ్బంది

హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 11లోని బీఆర్కే న్యూస్ భవనంలో మంగ ళవారం అగ్నిప్రమాదం సంభవించింది. భవనం సెల్లార్‌లో ఉన్న దారువాలా వైన్ మార్ట్ స్టాక్ స్టోరేజీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కొద్దిసేపటికే మంటలు వేగంగా వ్యాపించడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సెల్లార్ నుంచి దట్టమైన పొగలు, మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాద సమయంలో భవనంలో చిక్కుకున్న 11 మందిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. అగ్నిప్రమాదం కారణంగా స్టాక్ స్టోరేజీలో భారీగా మద్యం నిల్వలు దగ్ధమైనట్లు సమాచారం. అయితే మంటలు ఎలా చెలరేగాయి? షార్ట్ సర్క్యూట్ కారణమా లేదా మరేదైనా కారణం ఉందా? అనే విషయాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదంలో ఆస్తి నష్టం ఎంతమేర జరిగిందనే దానిపై కూడా అధికారులు అంచనా వేయాల్సి ఉంది. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చేందుకు ఫైర్ సిబ్బంది చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు, నష్టం అంచనా అధికారులు వెల్లడించాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కూడా వివరాలు సేకరిస్తున్నారు.



# నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు

ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్స వంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ (ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసు లోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు. "మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమ య్యారు. కానీ, మీ మనసుల్లో ఎన్నో ఆలోచనలు మెదులుతూ ఉంటాయి. నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ మీ మదిలో ఏముందో ఊహించగలను. కొందరు భవిష్యత్తు గురించి, మరికొందరు జీతాల గురించి, ఇంకొందరు కొత్త నగరంలో కొత్త జీవితం గురించి, మరికొందరు స్టార్టప్‌ల గురించి ఆలోచిస్తుండవచ్చు" అని మోదీ వ్యాఖ్యానించడంతో విద్యార్థులు, అధ్యాపకులు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లా డుతూ.. "ఈ రోజు మీ కుటుంబ సభ్యులు ఎంత గర్వపడుతున్నారో, నేను కూడా మీ గురించి అంతే గర్విస్తున్నాను. మీరు కేవలం డిగ్రీలు అందుకో వట్లేదు, దేశం కోసం ఏదైనా సాధించాలనే కలను ముందుకు తీసుకెళుతున్నారు" అని విద్యార్థులను అభినందించారు. ప్రతి ఒక్కరి మార్గం, కలలు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఐఐటీలో చేరిన మొదటి రోజు నుంచి ఈ స్నాతకోత్సవం వరకు సాగిన ప్రయాణం ప్రతి ఒక్కరిలో సంతృప్తిని నింపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అకడమిక్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెసిడెం ట్స్ గోల్డ్ మెడల్, డైరెక్టర్స్ గోల్డ్ మెడల్ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రధాని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా స్పంది స్తూ.. "ప్రతిభావంతులైన విద్యార్థుల్లో కొంతమంది ఆడపిల్లలు ఉంటే బాగుండేది. క్షమించాలి, కొందరు కాదు, చాలామంది ఉండాలి" అని వ్యాఖ్యానించ డంతో సభలో మరోసారి నవ్వులు విరిశాయి. అనంతరం ఐఐటీ సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రజ్ఞ' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హై-పెర్ఫార్మెన్స్ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదుపాయం ఏఐ, డేటా సైన్స్, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ రంగాల్లో ఐఐటీ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. జీవితంలో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు క్యాంపస్ జీవితం, స్నేహితులు, గురువులు ఎప్పటికీ గుర్తుండిపోతారని మోదీ విద్యార్థులకు సూచించారు.

# మూసీ సుందరీకరణకు తొలి అడుగు..

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవనం, సుందరీకరణ ప్రాజెక్టు పనుల్లో కీలక ముందడుగు పడింది. ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న మొదటి దశ (ఫేజ్-1) పనులకు రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (ఎస్ఈఐఏఏ) ఆగస్టు 5న ముందస్తు పర్యావరణ అనుమతులు (ఈసీ) జారీ చేసింది. ఈ అనుమతి లభించడంతో, దసరా పండుగలోపే టెండర్లను ఆహ్వానించి పనులను ప్రారంభించేందుకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) కసరత్తు వేగవంతం చేసింది. హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చే ఈ ప్రాజెక్టును 2030 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 21 కిలోమీటర్ల మేర 'వి' ఆకారంలో అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. దీని కోసం మొత్తం రూ. 7,055 కోట్లు ఖర్చు చేయనుండగా, పనులు ప్రారంభమైన నాటి నుంచి రెండేళ్లలోగా, అంటే 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు నిర్దేశించింది. ఈ నిధులతో నదికి ఇరువైపులా 30 మీటర్ల వెడల్పుతో రోడ్లు, సర్వీసు రోడ్లు, ఫుట్‌పాత్‌లు నిర్మిస్తారు. మురుగునీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు, పంపింగ్ స్టేషన్లు, వరద నియంత్రణకు చెక్ డ్యామ్‌లు ఏర్పాటు చేస్తారు. వీటికి తోడు పచ్చటి కారిడార్లు, పార్కులు, సాంస్కృతిక కేంద్రాలను కూడా నిర్మించనున్నారు. నదిలో సహజ ప్రవాహానికి ఆటంకం కలగకుండా వర్షాకాలంలో 30 శాతం, ఇతర సమయాల్లో 20 శాతం నీటి ప్రవాహం ఉండేలా చూడనున్నారు. మొదటి దశ కోసం మొత్తం 495 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఇందులో 158 ఎకరాల ప్రభుత్వ, 146 ఎకరాల పట్టా, 30 ఎకరాల రక్షణ శాఖ భూములతో పాటు 126 ఎకరాల నదీ పరివాహక ప్రాంతం ఉంది. ఈ పరిధిలో 639 శాశ్వత, తాత్కాలిక నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే 2,660 చెట్లలో చాలావాటిని మరోచోటికి తరలించనున్నట్లు, తప్పనిసరిగా తొలగించాల్సి వస్తే 1:10 నిష్పత్తిలో కొత్త మొక్కలు నాటనున్నట్లు అధికారులు తమ నివేదికలో స్పష్టం చేశారు. మొత్తం మీద, కీలకమైన పర్యావరణ అనుమతులు లభించడంతో మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. త్వరలోనే క్షేత్రస్థాయిలో పనులు మొదలుకానుండటంతో హైదరాబాద్ మహానగరానికి ఇది కొత్త శోభను తీసుకురానుందని ప్రభుత్వం భావిస్తోంది.

# విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

**-వర్షాకాలంలో పాఠశాలల్లో అప్రమత్తత తప్పనిసరి**
**-ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించాలి**
**-డీఈఓ సత్యనారాయణమూర్తి**



వర్షాకాలంలో విద్యార్థుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సూచనలు, ఆదేశాల మేరకు ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ మోడల్ స్కూల్స్‌తో పాటు ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు సైతం విద్యార్థుల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**భవన భద్రతపై ప్రత్యేక నిఘా**

వర్షాలు, వరదలు, ఉరుములు, మెరుపులు, పాఠశాల భవనాల భద్రత, విద్యుత్ ప్రమాదాలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, ఆహార భద్రత, రవాణా భద్రత, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ఎంఈఓ తన పరిధిలోని పాఠశాలలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల భద్రతా పరిస్థితులను ప్రతిరోజూ పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి ప్రదేశాలు, వంటశాల, పరిసరాలను తనిఖీ చేసి ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలు, పగుళ్లు ఏర్పడిన గోడలు, బలహీనమైన ప్రహరీ గోడలు, పైకప్పులు, రేకుల షెడ్లను పరిశీలించి ప్రమాదకర ప్రాంతాల్లో విద్యార్థుల ప్రవేశాన్ని నిరోధించాలని సూచించారు.

**వరద నీటితో విద్యార్థులు వెళ్లకుండా చర్యలు**

చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు, రిజర్వాయర్ల సమీపంలోని పాఠశాలల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులు వరద నీరు, వాగులు, కాలువలు లేదా కల్వర్టులు దాటి పాఠశాలకు రావడం, వెళ్లడం జరగకుండా చూడాలన్నారు. పాఠశాలల్లోని గుంతలు, బహిరంగ డ్రైనేజీలు, ఇతర ప్రమాదకర ప్రదేశాలను వెంటనే మూసివేయాలని ఆదేశించారు.

**డెంగ్యూ, మలేరియా నివారణకు చర్యలు**

వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పాత టైర్లు, బకెట్లు, డబ్బాలు, ప్లాస్టిక్ పాత్రలు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ట్యాంకులు, డ్రమ్‌లు, ఇతర నిల్వ పాత్రలను మూతలతో కప్పి ఉంచాలని, ఆరోగ్యశాఖ, గ్రామపంచాయతీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**విద్యార్థులకు నాణ్యమైన.. సురక్షిత ఆహారం**

పీఎం పోషణ , కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్‌లో విద్యార్థులకు అందించే ఆహార తాజాగా, పరిశుభ్రంగా, సురక్షితంగా ఉండేలా హెచ్‌ఎంలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. వంటశాలలు, ఆహార నిల్వ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని, ముడి పదార్థాలు, వండిన ఆహారాన్ని వేర్వేరుగా నిల్వ చేయాలని తెలిపారు. పాడైన లేదా అనుమానాస్పద ఆహారాన్ని విద్యార్థులకు అందించరాదని స్పష్టం చేశారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులు భోజనానికి ముందు, మరుగుదొడ్లు ఉపయోగించిన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కునేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు.

**ఉరుములు.. మెరుపుల సమయంలో అప్రమత్తత**

భారీ వర్షాలు, ఉరుములు, మెరుపుల సమయంలో క్రీడలు, అసెంబ్లీ, ఇతర బహిరంగ కార్యక్రమాలను తాత్కాలికంగా నిలిపివేసి విద్యార్థులను సురక్షిత భవనాల్లో ఉంచాలని తెలిపారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద, బహిరంగ మైదానాల్లో, నీటి వనరుల సమీపంలో విద్యార్థులు ఉండకుండా చూడాలని సూచించారు. విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, బహిర్గతమైన వైర్లు, తడిసిన విద్యుత్ పరికరాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**స్కూల్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు**

విద్యార్థుల రవాణాకు ఉపయోగించే బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలను వర్షాకాలంలో ప్రత్యేకంగా తనిఖీ చేయాలని సూచించారు. టైర్లు, బ్రేకులు, స్టీరింగ్, లైట్లు, వైపర్లు తదితరాలు సక్రమంగా ఉన్నాయో పరిశీలించాలని తెలిపారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ , పెర్మిషన్ , ఇన్సూరెన్సు వంటి తప్పనిసరి పత్రాలు లేని వాహనాలను విద్యార్థుల రవాణాకు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. అటవీ, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులపై పడిపోయిన చెట్లు, కొమ్మలు, మట్టి, రాళ్ల వంటి అవరోధాలను సంబంధిత శాఖల దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు.

**కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రత్యేక పర్యవేక్షణ**

కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో బాలికలు, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వసతి గదులు, పడకలు, పరుపులు, దుప్పట్లు, బాత్‌రూమ్‌లు, పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా, సురక్షితంగా ఉంచాలని తెలిపారు. సేఫ్టీ & సెక్యూరిటీ గైడెన్స్ ప్రకారం భద్రతా తనిఖీలు, సేఫ్టీ & సెక్యూరిటీ ఆడిట్ అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ ప్రతి ఎంఈఓ పాఠశాలల్లో భవన భద్రత, నీటి నిల్వలు, దోమల పెంపక ప్రాంతాలు, పాముల ప్రవేశ మార్గాలు, ఆహార భద్రత, విద్యుత్ భద్రత, రహదారి పరిస్థితులు, చెట్ల వల్ల కలిగే ప్రమాదాలు, రవాణా భద్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో నమోదు చేసి సంబంధిత శాఖలకు తెలియజేయడమే కాకుండా, అవి పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన హెచ్‌ఎం , తల్లిదండ్రులు, ఆరోగ్య, విద్యుత్, రవాణా, పోలీస్, ఫైర్ తదితర శాఖల అధికారుల సంప్రదింపు వివరాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

**సమన్వయంతోనే విద్యార్థుల భద్రత**

ఏదైనా ప్రమాద సూచన లేదా అవాంఛనీయ పరిస్థితి కనిపించిన వెంటనే సంబంధిత ఎంఈఓ , డీఈఓ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ , విద్యుత్, రవాణా, పోలీస్, ఫైర్, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com